ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
The Bombay Andhra Mahasabha & Gymkhana

సంపుటి - 88 సంచిక - 02 డిసెంబర్ - 2016

తెలుగు భాషా, సాహితీ, సంస్కృతి, కళల, క్రీడల వార్తా విశేషాల..

# దర్పణం




అందరికీ

నూతన సంవత్సర, మకర సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవ

శుభాకాంక్షలు




HAPPY
MAKAR
SANKRANT
Suryakant Dhawle
General Secretary - Mahim
BJP

# ది బొంబాయి ఆంధ్ర మహాసభ & జింఖానా
# The Bombay Andhra Mahasabha & Gymkhana

10-C, Lakhamshi Napoo Road, Dadar (E), Mumbai - 400014, Tel.: 24144377 / 24144388, Fax : 24119832

E-mail: mahasabha@gmail.com Web: www.bamsg.org





**దర్పణం** తెలుగు భాషా, సాహితీ, సంస్కృతీ, కళల, క్రీడల వార్తా విశేషాల పత్రిక **నవంబర్ - 2016**



అధ్యక్షులు / సారథ్యం

**మంతెన రమేష్**

ప్రధాన కార్యదర్శి / సహకారం

**యాపురం వెంకటేశ్వర్**

ఉపాధ్యక్షులు / సంపాదకులు

**సంగెవేని రవీంద్ర**

సంపాదక వర్గం

**ద్యావరిశెట్టి గంగాధర్**
ఉపాధ్యక్షులు, పరిపాలనా శాఖ

**గట్టు నర్సయ్య**
ఉపాధ్యక్షులు, సాంస్కృతిక శాఖ

**కస్తూరి హరిప్రసాద్**
సంయుక్త కార్యదర్శి, పరిపాలనా శాఖ

**కటుకం గణేశ్**
సంయుక్త కార్యదర్శి, సాంస్కృతిక శాఖ

**గాలి మురళీధర్**
సంయుక్త కార్యదర్శి, సాహిత్య, క్రీడా శాఖ

**తాళ్ళ నరేశ్**
కోశాధికారి

సంపాదక సహకారం

**డా॥ పాము మనోహర్**
**ఎ.వి.ఆనంతరాం**


**కలసి ఉంటే కలుగు బలం**

**ఈ సంచికలో...** మహాసభ కార్యక్రమవివరాలు, కవితలు, కథలు, వింతలు విశేషాలు, వ్యాసాలు... వార్తలు, వినోదాలు... కార్టూన్‌లు, ఇంకా ... మీకు నచ్చే, మీరు మెచ్చే, ఎన్నో ఫీచర్స్...

## చెప్పాలనుంది.. అందరికీ నమస్కారం...!

ముందుగా మహాసభ జీవిత సభ్యులకు, మన తెలుగు బాంధవులందరికీ నూతన సంవత్సర మరియు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు. ఈ సంవత్సరం మీకు ఆయురారోగ్య, అష్టఐశ్వర్యాలు అందించాలనీ, మీరంతా సుఖసంతోషాలతో ఉండాలనీ మనసారా కోరుకుంటున్నాం.

నవంబర్ దర్పణం మీ అందరికీ నచ్చినందుకు ధన్యవాదములు. అంతేగాక, ఇటీవలే నిర్వహించిన ఘంటసాల సంగీత విభావరి కార్యక్రమాన్ని ఘనవిజయం చేసినందుకు మీ అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. మీరు ఇలాగే ప్రతి కార్యక్రమాన్ని ఆదరిస్తే ముమ్ముందు మేం తప్పకుండ, విజ్ఞాన, వినోద కార్యక్రమాలు నిర్వహించేందుకు కట్టుబడి ఉంటాం.

ఆంధ్ర మహాసభలో మరమ్మత్తుల పనులు కూడా శరవేగంగా జరిగిపోతున్నాయి. గదులలో ఇంటీరియర్ పనులు పూర్తయ్యాయి. లాబీ, మెట్లు తదితర పనులు కొనసాగు తున్నాయి. పనుల్లో ఎంతో జాప్యం అయినట్లు అనిపిస్తుంది కానీ, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, పారదర్శికంగా ఉంటూ, నాణ్యమైన పనులు చేయాలనుకుంటున్నాం గనక అలా అనిపించవచ్చు. కానీ, పనులన్నీ సకాలంలోనే జరుగుతున్నాయనీ మీకు మనవి చేస్తున్నాం.

మరమ్మత్తుల పనులు జరుగుతున్నాయనీ మంచి మంచి కార్యక్రమాలు నిర్వహించడానికి మేం వెనుకాడడం లేదు. కానీ, పూర్తి స్థాయిలో పనులన్నీ అయిపోయే వరకు భారీ స్థాయి కార్యక్రమాల పై కాస్త నియంత్రణ పాటిస్తున్నాం. జనవరిలో అలిశెట్టి ప్రభాకర్ యాదిలో ఎన్నీల ముచ్చట్లు, మహిళా శాఖ అధ్వర్యంలో సంక్రాంతి సరదాలు, అంతేగాక, సాహితీపరంగా ప్రతి సంవత్సరం ఆంధ్ర మహాసభ తరపున అందించే 'జీవన సాఫల్య పురస్కారం' ఈసారి డా॥ రామా చంద్రమౌళి గారికి అందిస్తున్నాం. ఆ వివరాలు ఇదే సంచికలో పొందుపరిచాం. అతి త్వరలో ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తనికెళ్ళ భరణిగారితో ఒక అద్భుతమైన కార్యక్రమానికి ప్రణాళికలు వేస్తున్నాం. మహాసభ ప్రగతితో పాటు మహాసభ లక్ష్యాలైన భాషా వికాసం, కళలు, సంస్కృతి పరిరక్షణపరంగా మేం పూర్తిగా చిత్తశుద్ధితో ఉన్నామనీ మీకు సవినయంగా మనవి చేసుకుంటున్నాం.

ఇంకో విన్నపం ఏమనగా.. దర్పణానికి మీ రచనలు పంపండి. దర్పణం నిర్వహణ భారం తగ్గించేందుకు ప్రకటనలు ఇచ్చి ప్రోత్సహించండి. దాదాపు మూడు వేల మంది సభ్యులతో పాటు రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు, ప్రముఖులకు దర్పణం చేరుతోంది. మీ వ్యాపార ప్రకటనలకు ఎంతో దోహదపడే అవకాశం ఉంది.

మీకు 2017 సంవత్సరం క్యాలెండర్స్ కూడా అందే ఉంటాయి. మహాసభ నిర్వహణ బాధ్యతలో మేం అంకితభావంతో పని చేస్తున్నప్పటికీ, సమయానుకూలంగా మీ సలహాలు, సూచనలు మాకు ఎంతో అవసరం. మీరు నిక్కచ్చిగా, నిర్మొహమాటంగా మాకు మీ అభిప్రాయాలు తెలపండి. అందుకోసం మీరు దర్పణంలో ఉత్తరాలు రాయొచ్చు లేదా ఈమెయిల్‌ను కూడా వినియోగించుకోవచ్చు.

మీకు మరొక్కసారి శుభాకాంక్షలు అందిస్తూ...ప్రస్తుతానికి సెలవు తీసుకుంటున్నాం.

ధన్యవాదములతో...

**మంతెన రమేష్**
**అధ్యక్షుడు**

**యాపురం వెంకటేశ్వర్**
**ప్రధాన కార్యదర్శి**

## సభ్యుల మనోగతం

### బాగుంది

ఆంధ్ర మహాసభకు నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు, ధర్మకర్తలకు అభినందనలు. నూతన కార్యవర్గం ఏర్పడిన తర్వాత అందుకున్న దర్పణం బాగుంది. అందులో కవితలు, ఇతర అంశాలు బాగానే ఉన్నాయి. కానీ ప్రతి నెల ఒక కథ కూడా ఉండేలా చూడమని కోరుతున్నాం. కార్యక్రమాలు జరిగిపోకముందే మాకు దర్పణం అందేలా చూడాలని కోరుకుంటున్నాం.

– స్త్రసస్త్రటసస్త్రసటస్త్రస

### చరిత్రల్ని రాయండి

నవంబర్ దర్పణంలో పరిచయం చేసిన ఆంధ్ర మహాసభ సంక్షిప్త చరిత్ర అందరూ చదివాల్సిన రీతిలో ఉంది. ముంబైలో ఎందరో తెలుగు వారు ఎన్నో రంగాల్లో కీర్తి శిఖరాలు అధిరోహించారు. వారందరి గురించి కూడా ప్రతినెల ఒకరి చొప్పున రాసినట్లయితే మన చరిత్రను మనం కాపాడుకున్నవారమవుతాం. అంతేగాక, రాబోయే తరాల వారికి కూడా అందించినట్లు అవుతుంది. ఈ విషయం పై మీరు కార్యవర్గంలో చర్చించి ప్రతి నెల ఒక తెలుగు మహానుభావుడి గురించి రాయాలని మనవి చేస్తున్నాను.

– సంటంటంసటటస

### శీర్షికలు పెంచండి

ముంబయిలో తెలుగు పత్రిక లేని లోటును దర్పణం తీరుస్తోంది. మీరు ప్రతినెల దర్పణం తీసుకొస్తామనడం ఎంతో సంతోషదాయకం. దీని వల్ల మన భాషకే కాకుండా, వర్ధమాన రచయితలకు కూడా స్ఫూర్తి కలుగుతుంది. కాకపోతే, దర్పణంలో మహిళలకు, ఆరోగ్యానికి సంబంధించిన శీర్షికలు పెట్టాలని మనవి చేస్తున్నాను. కేవలం మహాసభ వార్తా పత్రికలాగా కాకుండా సమగ్ర మాసపత్రికలా తీసుకొస్తే మీ సేవలు చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతాయి. ధన్యవాదములు

– ససశ్రీసశ్రీసససశ్రీసశ్రీ

### నోట్

దర్పణంలో ప్రచురించడానికి ఎవరైనా సరే రచనలు పంపవచ్చు. ప్రచురణకు అర్హమైన వాటిని తప్పకుండా ప్రచురిస్తాం. అంతేగాక, మీరు ఏదేని రంగంలో ఏదైనా అవార్డు, రివార్డు పొందినట్లయితే మాకు ఫోటోతో సహా వివరాలు పంపండి. ప్రచురిస్తాం. శుభకార్యాలు, అవాంఛిత సంఘటనలు జరిగినా తెలపండి. దర్పణం ఉన్నది మీకోసమే.. మీరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మనవి చేస్తున్నాం.

– సంపాదక వర్గం.

## దస్తూరి

– డా॥ రామా చంద్రమౌళి
093901 09993

మనిషిపై పూర్తిగా
విశ్వాసం పోతోంది
చేతివ్రాతో, కనీసం
వేలిముద్రో కావాలిక
దస్తూరీ ఇప్పుడు
మనిషి మూలరహస్యమయ్యింది
ఇక్కడ మొదలౌతాడు
సాగి సాగి... వేషాలు మార్చి మార్చి
ఎక్కడ నిష్క్రమిస్తాడో..
మనిషి క్యాలండర్ కాగితాలపై
తేదీయైపోతాడు
తేదీలు దగ్ధమైపోతాయాఖు
తేదీలు ఆవులిస్తూ
ఫీనిక్సయి పునర్జన్మిస్తాయా
చటుక్కున ఒక సూర్యోదయాన
ఒంటరి రోడ్డుపై ఒక ఉషస్సు కప్పుకొని
మళ్ళీ మనిషే... నడుచుకుంటూ ..
వస్తూ ... వస్తూ..
ఒక పునఃప్రారంభం
ఒక కొనసాగింపు ..
ఒక తెగిపోతున్న గాలిపటం
చిట్టచివరకి దిగంతాలలోకి
మాయమౌతున్న పక్షి రెక్కల చప్పుడు
జీవితం శిథిల దుర్గాల శ్రేణిలో
ప్రతి ధ్వనిస్తున్న ఓ జీవస్మృతి
ఆకాశం అనంతమే కదా
ఏ పక్షి ఎంత ఎత్తుకు ఎగురుతుందో ..
తెలుసా..?
శక్తిని బట్టి కదా...
ఆరోహణలు, అభిక్రమణలు
నీ బలమైన బలహీనతలన్నీ
నిన్ను చుట్టుముడ్తున్నప్పుడు
మనిషి ఓడిపోవడం నిజంగా
ఓ విషాదాంత ఆనందమే కదా..!



# బొంబాయి ఆంధ్ర మహాసభ
# మహిళాశాఖ
## ఎన్నికలు

ఆంధ్రమహాసభలో మహిళాశాఖకు ఒక ప్రత్యేక చరిత్ర ఉంది. ప్రధాన కార్యవర్గంతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళల్లో చైతన్యాన్ని పెంచుతున్న మహిళాశాఖ తన ప్రాధాన్యతను చాటుతోంది. 1928లో ఆంధ్రమహాసభ ఏర్పాటైతే, 1937లోనే మహిళాశాఖ ఆవిర్భవించింది. అప్పట్నుండి ఇప్పటి వరకు మహిళాశాఖ ఎన్నో చిరస్మరణీయమైన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఆంధ్రమహాసభ నిర్వహించే కార్యక్రమాల్లో చెప్పుకోదగ్గ కార్తీక మాస వనవిహార యాత్ర కూడా మహిళాశాఖ అధ్వర్యంలోనే జరగడం విశేషం.

ప్రధాన కార్యవర్గానికి జరిగినట్లే మహిళాశాఖకు కూడా ఎన్నికలు జరుగుతాయి. అయితే ఇంత వరకు మహిళాశాఖ కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక అవుతూ రావడం ఎంతో అభినందనీయం. అదే క్రమంలో తేది 3 డిసెంబర్, 2016 నాడు మహిళాశాఖకు ఎన్నికలు నిర్వహించారు. ఎప్పట్లాగే ఈ ఎన్నికలు కూడా ఏకగ్రీవంగానే జరిగాయి.

ఈ ఏకగ్రీవ ఎన్నికల్లో నూతన అధ్యక్షురాలిగా యత్తం లత, కార్యదర్శిగా సోమల్ లత ఎన్నికయ్యారు. యత్తం లత గతంలో కూడా మహిళాశాఖలో విధులు నిర్వహించారు. సోమల్ లత కూడా గతంలో మహిళాశాఖకు కార్యదర్శిగా సేవలందించారు. వీరితో పాటు కార్యవర్గ సభ్యులుగా ఇందూరి ప్రియంవద, ఇందూరి విజయలక్ష్మి, కొప్పు రత్నకుమారి, పైలా దమయంతిదేవి, పిల్లమారపు పద్మ, సంగెవేని విజయ, తాడేపల్లి అపరాజిత, తాడేపల్లి కరుణశ్రీ ఎంపికయ్యారు.

తరువాత జరిగిన నూతన మహిళాశాఖ కార్యవర్గ సమావేశంలో తాడేపల్లి అపరాజిత ఉపాధ్యక్షురాలిగా, ఇందూరి విజయలక్ష్మి సంయుక్త కార్యదర్శిగా ఎంపికయ్యారు. అంతేగాక, కస్తూరి సుజాతను కో-ఆప్ట్ సభ్యురాలిగా, పొన్నూరి భారతలక్ష్మి, అనితా చెట్టి గార్లను ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయం ప్రకారం తాజా మాజీ అధ్యక్షురాలు ఎమ్. మేఘమాలను సలహాదారుగా నియమించారు.

నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు యత్తం లత మాట్లాడుతూ, 'మహాసభలో మహిళాశాఖకు ఎంతో చరిత్ర ఉందనీ, తెలుగు మహిళల్లో స్ఫూర్తి రగిలించి, భాషా,సాహితీ, కళల పట్ల వారి అభిరుచిని పెంచే కార్యక్రమాలు నిర్వహిస్తామని' అన్నారు.

ఈ ఎన్నికల కార్యక్రమానికి ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన మహిళాశాఖ కార్యవర్గానికి మహాసభ అధ్యక్షులు మంతెన రమేశ్, సాహిత్య క్రీడా విభాగ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర తదితరులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షురాలు ఎమ్.మేఘమాల, పి. భారతలక్ష్మి, కమలాకుమారి తదితరులు హజరయ్యారు.




## ఆంధ్రమహాసభలో జరిగిన కార్యక్రమాల వివరాలు

### తేది: 21 నవంబర్, 2016, సోమవారం
### కార్తిక దీపాలంకరణ

**మహిళా శాఖ అధ్వర్యంలో...**





సంవత్సరంలోని అన్ని మాసాలకంటే కార్తీక మాసానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. కార్తీక దీపాల వెలుగుల్లాగే మానవ జీవితాల్లో కూడా సంతోషాలనే వెలుగులు నిండాలనీ కాంక్షతో 'దీపోత్సవాలు' నిర్వహిస్తారు. ఈ పండగ సందర్భంగా జరుపుకునే వేడుకలు కన్నుల పండగలా ఉంటాయి.

ఆంధ్ర మహాసభలో మహిళా శాఖ అధ్వర్యంలో 'కార్తీక దీపోత్సవాలు' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు దీపాలంకరణతో పాటు విష్ణు సహస్ర నామార్చన, గోవింద నామార్చన తదితర ఆధ్యాత్మిక వేడుకలు నిర్వహించారు. ఇందులో పాల్గొన్న మహిళలందరికీ 'తులసీ మొక్కల్ని' బహుమతిగా అందచేశారు.

ఎంతో పవిత్రమైన వాతావరణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక తెలుగు మహిళలు భారీ సంఖ్యలో విచ్చేసారు. వచ్చిన ప్రతి ఒక్కరికి అధ్యక్షురాలు యత్తం లత, కార్యదర్శి సోమల్ లత ధన్యవాదములు తెలిపారు.



## తేది: 10 డిసెంబర్, 2016, శనివారం
## ఘంటసాల గాన విభావరి









కళలకు, సాహిత్యానికి పెద్ద పీట వేస్తున్న ఆంధ్ర మహాసభలో నూతన కార్యవర్గం విధులు ప్రారంభించిన తర్వాత మొదటిసారిగా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. 10 డిసెంబర్ నాడు మహాగాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వర్‌రావు 94వ జయంతి సందర్భంగా మహాసభలో 'ఘంటసాల గాన విభావరి' కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇందుకోసం హైదరాబాద్ నుండి తలారి జయశ్రీ నేతృత్వంలోని 'శ్రీ ఈవెంట్స్' బృందాన్ని ప్రత్యేకంగా రప్పించారు. సాయంత్రం ఏడు గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి తొలుత మహాసభ ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ స్వాగతం పలికారు. తరువాత సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య గాన గంధర్వుడు ఘంటసాల గురించి పరిచయ వాక్యాలు పలికారు.

తలారి జయశ్రీ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో గాయకుడు వెంకటరావు పాడిన ఘంటసాల పాటు సభికుల్ని ఉర్రూతలూగించాయి. ఘంటసాల మాస్టారు పాడిన భక్తిరస, విరహ వేదన, సామాజిక, విప్లవ గీతాలను వెంకటరావు తన గొంతుతో పల్లవించారు. ఒక రకంగా ఘంటసాలను సాక్షాత్కరింపచేశారు. 'నన్ను దోచుకుందువటే వన్నెల దొరసాని, ఆలయాన వెలసిన ఆ దేవుని రీతి, ఘనా ఘనా సుందరా కరుణా రస మందిరా, ఈ జీవన తరంగాలలో ఆ దేవుని చదరంగంలో... లాంటి పలు పాటలు శ్రోతల మనసుల్ని రంజింప చేశాయి.

వెంకటరావుతో పాటు ............................

..................................................... తదితర గాయనీ గాయకులు కూడా తమవంతుగా అలరించే పాటలు పాడి ఆ సాయంత్రాన్ని అవిస్మరణీయం చేశారు.

తరువాత జరిగిన వేదిక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక లోకసభ సభ్యులు రాహుల్ శెవాలే రావాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల రాలేకపోయారు.





సభాపీఠం పై గౌరవ అతిథులుగా హైదరాబాద్ నుండి విచ్చేసిన పాత్రికేయులు వెంకటరమణ ఆసీనులయ్యారు. ఆయనతో పాటు మహాసభ అధ్యక్షులు మంతెన రమేశ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ధర్మకర్తల మండలి చైర్మెన్ సంగం ఏక్‌నాథ్, మహిళాశాఖ అధ్యక్షురాలు యత్తం లత, శ్రీ ఈవెంట్స్ నిర్వాహకురాలు తలారి జయశ్రీ, ధర్మకర్తల కార్యదర్శి రాపెల్లి పరమేశ్వర్, ధర్మకర్తలు అనుమల్ల రమేశ్, వాసాల శ్రీహరి (వంశీ), మార్గం రాజ్‌పాల్ తదితరులు ఆసీనులయ్యారు. ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్ అతిథులకు స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం సాంస్కృతిక ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య అతిథులతో పాటు నూతన కార్యవర్గ సభ్యులను, ధర్మకర్తల మండలి సభ్యులను, మహిళాశాఖ సభ్యులను సభకు పరిచయం చేశారు.

ముందుగా గౌరవ అతిథి వెంకటరమణను మహాసభ తరపున మొమెంటో, పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఘంటసాల గళాన్ని మరిపింపచేసే పాటలు పాడిన వెంకటరావుని, నిర్వాహకురాలు తలారి జయశ్రీని కూడా సన్మానించారు. వీరితో పాటు వాద్యసంగీతం అందించిన కళాకారులను కూడా మహాసభ కార్యవర్గ సభ్యులచేత సన్మానించారు.

తలారి జయశ్రీ మాట్లాడుతూ, 'ఆంధ్రమహాసభ ఇచ్చిన ప్రోత్సాహాన్ని మరిచిపోలేమనీ, ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు అభినందిస్తున్నామనీ..' అన్నారు. అధ్యక్షులు మంతెన రమేశ్ మాట్లాడుతూ. 'నూతన కార్యవర్గం ఎన్నికైన తర్వాత నిర్వహిస్తున్న మొదటి కార్యక్రమం ఇదేననీ, ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో అభిమానులు రావడం ఎంతో ఆనందం కలిగించిందనీ..' అన్నారు. అంతే గాక, 'మహాసభలో మరమ్మత్తుల పనులు కొనసాగుతున్నాయనీ, ఇందుకోసం భారీ మొత్తం ఖర్చు అవుతోందనీ, అందువల్ల భారీ కార్యక్రమాలు నిర్వహించి మహాసభకు ఆర్థికంగా మరింత ఇబ్బందులు పెట్టకుండా మహాసభ ప్రాంగణంలోనే జనరంజకమైన సాహితీ, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామనీ, అతి త్వరలో మహాసభ భవన టెర్రస్‌పై ఒక కాఫిటేరియా ఏర్పాటు చేస్తామనీ, ఒక అధునాతన జింఖానా కూడా ఏర్పాటు చేస్తామనీ..' హామీ ఇచ్చారు.

గౌరవ అతిథి వెంకటరమణ మాట్లాడుతూ, 'తాను రాసే మనిషినే కానీ మాట్లాడే మనిషిని కాననీ, ఈ కార్యక్రమానికి నన్ను ఆహ్వానించడం ఎంతో సంతోషంగా ఉందనీ...' సంక్షిప్త సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా శాఖ ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సాహిత్య, క్రీడా శాఖ ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, పరిపాలనా శాఖ సంయుక్త కార్యదర్శి కస్తూరి హరిప్రసాద్, సాంస్కృతిక శాఖ సంయుక్త కార్యదర్శి కటుకం గణేశ్, కోశాధికారి తాళ్ళ నరేశ్, కార్యవర్గ సభ్యులు సురుకుట్ల సురేశ్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, తాటికొండ మోతీరాం, చిలివేరి గోవర్ధన్, నక్క మనోహర్, మహిళాశాఖ కార్యదర్శి సోమల్ లత, ఉపాధ్యక్షురాలు తాడేపల్లి అపరాజిత, సంగెవేని విజయ తదితరులు హాజరయ్యారు.

ముంబైలోని ప్రముఖ సంఘాధినేతలతో పాటు, మహాసభ మాజీ కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తల మండలి సభ్యులే కాకుండా ఘంటసాల అభిమానులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.

సాంస్కృతిక శాఖ ఉపాధ్యక్షులు గట్టు నర్సయ్య వందన సమర్పణ చేశారు. కార్యక్రమానంతరం అతిథులకు, ఆహ్వానితులకు రుచికరమైన శాఖాహార పులావ్‌ను వడ్డించారు.

**అసమర్థత**

పబ్లిగ్గా అన్యాయమని అనలేని వాడు
ఓపిగ్గా ఒక్కొక్కరితో గుసగుసలాడ్తాడు...

**– అలిశెట్టి ప్రభాకర్**

# తేది: 22 డిసెంబర్, 2016, గురువారం, ఉ॥10.30 గం॥ నుండి మార్గశిర గురువార లక్ష్మీపూజలు






మార్గశిర మాసం ఎంతో పుణ్యప్రదమైనదిగా చెప్పుకుంటారు. మార్గశిర మాసంలో మహిళలు గురువారం నాడు ఎంతో భక్తిశ్రద్ధలతో లక్ష్మీపూజలు నిర్వహించి, ఆ తల్లి కరుణా కటాక్షాలు కలగాలనీ, తమ ఇంటిల్లి పాది సుఖసంతోషాలతో ఉండాలనీ పూజలు చేస్తుంటారు.

ఆంధ్రమహాసభలో కూడా మహిళా శాఖ అధ్వర్యంలో 22 డిసెంబర్ 2016, గురువారం నాడు 'మార్గశిర గురువార లక్ష్మీ పూజలు' ఘనంగా నిర్వహించారు. మార్గశిర మాస చివరి గురువారం సందర్భంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమాలు ఉదయం 10.30 గంటలకు ప్రారంభం అయ్యాయి. వేదపండితులు మోహన్ శాస్త్రోక్తంగా విధివిధానాలతో ఈ పూజలు నిర్వహించారు. తొలుత విఘ్నేశ్వర వందనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో మహిళలంతా లక్ష్మీఅష్టోత్తరాలు పఠించారు.

మహిళలు ఆలపించిన భక్తిరస పాటలు సభికులను తన్మయత్వానికి గురిచేశాయి. మంగళ హారతులతో లక్ష్మీదేవిని స్తుతించారు. ఈ కార్యక్రమానికి ముంబైలోని పలుప్రాంతాల నుండి మహిళలు భారీ సంఖ్యలో వచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు యత్తం లత మాట్లాడుతూ, 'సర్వేజన స్సుఖినోభవంతు అనేది మన జీవన విధానమనీ, లక్ష్మీ దేవి కరుణా కటాక్షాలు అందరి మీద ప్రసరించాలనీ, అందరూ సుఖసంతోషాలతో ఉండాలనీ..' శుభకామనలు అందించారు.

ఆహుతులందరికీ మహిళాశాఖ వారు మహాప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మహిళాశాఖ అధ్యక్షురాలు యత్తం లత, కార్యదర్శి సోమల్ లతలతో పాటు తాడేపల్లి అపరాజిత, ఇ.విజయలక్ష్మి, దమయంతీదేవి, సంగెవేని విజయ, రత్నకుమారి, ఇ.ప్రియంవద, పిల్లమారపు పద్మ తదితరులు పాల్గొన్నారు.








**PG**
**INVESTMENT SHOP**

**Gangadhar Pillamarapu**
CM Club, MDRT (USA), & Empowered Agent
Mob : 9004039150 / 9322218929



PG Investments, One Stop Shop Sucessfully completed great journey of 20 years in the field of service & Trust. We care about the customer needs Prosperity, Health & Wealth to provided valuable services.

***Offering Insurance & Investment Solutions Under One Roof***

## New Plans :-

LIC

**Jeevan Anand**
Jindagi ke Saath
Jindagi ke Baad

**Jeevan Tarun**
Childran's Plan
for Education

**Jeevan Rakshak**
Aam Aadhmi Policy
Low Premium High Returns

## Health Insurance Plans :-

STAR

Take Care of your Family Health

Family Floter
Mediclaim
Single Sum Insured
Covered Entire Family

Top up Mediclaim Policy
Fire, House Holder,
Shopkeeper, etc.

## Fixed Deposit :-

HDFC DEPOSITS
SHRIRAM

HDFC, Shriram, & Postal
Safe & Secured Investment

Postal Savings,
KVP, NSC, MIS, TD

High Interest
8.20% to 9%







SHRIRAM
CHITS




*Office : BDD Bldg. No. 94, Shop No. 20, Grd. Flr., Worli, Mumbai - 400018.*
*Resi. : 4/61, A - Adarsh Nagar CHS, Prabhadevi, Mumbai - 400030.*

# ఆంధ్ర మహాసభ క్యాలెండర్ విడుదల.

ప్రతి సంవత్సరం ఆంధ్ర మహాసభ సభ్యుల కోసం పంచాగయుక్త క్యాలెండర్‌ను ముద్రించి అందిస్తున్న విషయం మీకు తెలిసిందే. ఆంధ్ర మహాసభ క్యాలెండర్‌లో తిథులు, నక్షత్రాలు, వర్జ్యం, వారాలతో పాటు దైనందిన జీవితంలో అవసరమయ్యే అన్ని రకాల గ్రహాల స్థితిగతులకు సంబంధించిన వివరాలు కూడా ఉంటాయి. పండగలు, పబ్బాలు, మహనీయుల జయంతులు, వర్ధంతులు, జన్మదినోత్సవాలు, జాతీయ పండగలు లాంటి వివరాలు కూడా ఇందులో పొందుపరచడమైనది.

క్యాలెండర్ వెనక వైపు రాశి ఫలాలు తదితర అంశాలు, రంగ వల్లరి కూడా ముద్రించడమైనది. ఈ క్యాలెండర్‌ను సభ్యులందరికీ, ప్రముఖ సంస్థలకు, కొందరు ప్రముఖ వ్యక్తులకు ఉచితంగా పంపిస్తారు.

ఈ క్యాలెండర్‌ను తేది: 3 జనవరి, 2017 నాడు సాయంత్రం ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో అధ్యక్షుడు మంతెన రమేశ్ ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణలో ప్రదాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, ఉపాధ్యక్షులు ద్యావరిశెట్టి గంగాధర్, సంగెవేని రవీంద్ర, గట్టు నర్సయ్య, సంయుక్త కార్యదర్శి కటుకం గణేశ్, కోశాధికారి తాళ్ళ నరేశ్, సభ్యులు డా॥దంతాల పురషోత్తం, తాటికొండ మోతీరాం, డా॥గుజ్జేటి కృపేందర్, నక్క మనోహర్, రాంపెల్లి జ్ఞానేశ్వర్, మహిళా శాఖ అధ్యక్షురాలు యత్తం లత, కార్యదర్శి సోమల్ లత పాల్గొన్నారు.

❀❀❀



## క్యారం ఆటలో వికసించిన తెలుగు కమలం

తెలుగు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఆంధ్రమహాసభ క్యారం, చదరంగం, వాలీబాల్, క్రికెట్ తదితర క్రీడల టోర్నమెంటులు నిర్వహిస్తున్న విషయం మీకు అవగతమే...! ఆంధ్రమహాసభ ఇస్తున్న ప్రోత్సాహం ఇప్పుడిప్పుడే సత్ఫలితాలిస్తోంది. ఆంధ్రమహాసభకు చెందిన క్యారం క్రీడాకారిణి, 13 సంవత్సరాల చిన్నారి అమూల్య క్యారంలో తెలుగు కేతనాన్ని ఎగరవేస్తూ, 28 డిసెంబర్ 2016 నాడు డోంబివిలిలో నిర్వహించే 'మహారాష్ట్ర స్టేట్ చాంపియన్ షిప్ 2016-2017, అండర్ 14 ఇయర్స్' క్యారం టోర్నమెంట్‌లో ఆడేందుకు అర్హత సాధించింది.

ఈ సందర్భంగా అమూల్య తండ్రిగారైన రాజుల గిరిధర్ ఆంధ్రమహాసభకు తనయతో పాటు విచ్చేసి ధన్యవాదములు తెలిపారు. ఆ సమయంలో మహాసభలో ఉన్న అధ్యక్షులు మంతెన రమేశ్, ప్రధాన కార్యదర్శి యాపురం వెంకటేశ్వర్, సాహిత్య,క్రీడా ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సంయుక్త కార్యదర్శి గాలి మురలీధర్ తదితరులు అమూల్యకు అభినందనలు తెలిపారు.

ఈ చిన్నారి మున్ముందు మరెన్నో టోర్నమెంట్లలో పాల్గొని, ఎన్నో మెడల్స్ పొందాలనీ, తెలుగు కేతనాన్ని క్రీడల శిఖరాగ్రం పై విజయవంతంగా ఎగరేయాలని కోరుకుంటూ ఆశీర్వదిద్దాం.. అమూల్య...! ఆల్ ది బెస్ట్...!!

## గుర్తింపు కార్డుల కోసం...

ఇంతవరకు గుర్తింపు కార్డులు అందని లేక కార్డులు పోగొట్టుకున్న జీవిత సభ్యులు ఈ క్రింద ఇచ్చిన కూపన్‌లో తమ వివరాలన్నీ స్పష్టంగా ఇంగ్లీష్ భాషలో పెద్ద అక్షరాలతో పూర్తి చేసి పంపించాలని మనవి. వీలైతే ఇదే కూపన్‌ను నింపి, కట్‌చేసి, లేకుంటే ఈ వివరాలన్నీ తెల్లకాగితంపై వివరంగా రాసి మహాసభ కార్యాలయానికి అందచేయాలనీ కోరుతున్నాం.

పేరు..........................................................

పుట్టిన తేది...................... రక్తపు గ్రూపు..................

ఫోన్ నంబర్..................................................

చిరునామా......................................................

మెయిల్.......................................................

పీజీ/ఎల్‌జీ/ ఎల్ఎల్ క్రమసంఖ్య...............................

**తాజా ఫోటో ఒకటి తప్పకుండా జత చేయగలరు.**

**హాని**

వెకిలి నవ్వు నకిలీ మందు
ఒంటికి మంచిది కానేకావు


– అలిశెట్టి ప్రభాకర్

# మీ సేవలో... మహాసభ



ఆంధ్రమహాసభ అంటే కేవలం
వినోద కార్యక్రమాల కేంద్రం మాత్రమే కాదు...
ప్రతి మనిషి జీవితాన్ని చైతన్యపరిచే
విజ్ఞాన భాండారం కూడా...!!

## ఆధ్యాత్మిక వెలుగుల కోసం



మనిషికి మానసిక ప్రశాంతతని కలిగించేందుకు దోహదపడేవి ఆధ్యాత్మిక కేంద్రాలే. మహాసభ ప్రాంగణంలోనే శ్రీవెంకటేశ్వర మందిరం ఉంది. నిత్యపూజలు జరుగుతుంటాయి. నిశ్శబ్దంగా ధ్యానం చేసుకునేందుకు ప్రత్యేక హాలు కూడా ఉంది. మీరెప్పుడైనా వచ్చి ఆ దేవదేవుణ్ణి దర్శించుకోవచ్చు. మొక్కులు తీర్చుకోవచ్చు. మోక్షమార్గంలో తరించవచ్చు...

**మహాసభ... మనందరి సభ... రండి...! కార్యక్రమాలు నిర్వహిద్దాం... విజయవంతం చేద్దాం...!!**

## మీ విజ్ఞానం కోసం



పుస్తకం హస్త భూషణం అన్నారు కదా..! అంతేకాదు... పుస్తకాలు మస్తిష్కాలని వెలిగించే దీపాలు కూడా...! పుస్తకాలు లేని ఇల్లు స్మశానంతో సమానమని ఓ సామెత కూడా ఉంది. పుస్తకాలు మన ఆత్మీయ నేస్తాలు కూడా...! మరి అలాంటి అమూల్యమైన గ్రంథాలు దాదాపు 8 వేల వరకు మీకు అందుబాటులో, ఆంధ్రమహాసభ గ్రంథాలయంలో మీ కోసం ఎదురుచూస్తున్నాయి. వచ్చేయండి..!

## క్రీడలకు ప్రోత్సాహం




తెలుగు యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచేందుకు మహాసభ తీవ్రంగా కృషి చేస్తోంది. చదరంగం, క్యారం, స్కేటింగ్ శిక్షణా తరగతుల్ని నిర్వహిస్తోంది. వాలీబాల్, క్రికెట్, కబడ్డీ జట్టుల్ని ఏర్పాటు చేసి, రాష్ట్రవ్యాప్తంగా జరిగే టోర్నమెంటుల్లో పాల్గొనేందుకు సహకరిస్తోంది.



## తేది: 12 జనవరి, 2017, గురువారం
## సా॥ 7.00 గం॥ నుండి
## ఎన్నీలు ముచ్చట్లు,
## అలిశెట్టి ప్రభాకర్ యాదిలో...

ముంబయి పరిసర ప్రాంతాల్లో తెలుగు సాహిత్యానికి, తెలుగు రచనాకారులకు ఒక వేదికగా నిలవడమే కాకుండా భాషావికాసానికి, కళల పోషణకు ఆంధ్ర మహాసభ తనదైన సేవలందిస్తోంది. అందులో భాగంగానే ప్రతినెల నిండు పౌర్ణమినాడు ఎన్నీల ముచ్చట్లు అనే సాహితీ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.

జనవరి 12, 2017 నాడు పౌర్ణమిని పురస్కరించుకొని ఎన్నీల ముచ్చట్లు ఏర్పాటు చేస్తోంది. యాధృచ్ఛికంగా జనవరి 12 నాడు ప్రముఖ కవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి / వర్ధంతి కావడం విశేషం. అందుకే ఆనాటి ఎన్నీల ముచ్చట్లను ఆయన యాదిలో నిర్వహిస్తున్నాం.

ఈ కార్యక్రమంలో అలిశెట్టి ప్రభాకర్ స్మృతిలో చర్చలు, కవితాపఠనాలతో పాటు ఇతర అంశాలపై కూడా కవిత్వం చదివే వీలుంటుంది. తెలుగు భాషాభిమానులు, కవితాభిమానులు ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొని విజయవంతం చేయాలనీ, అవిస్మరణీయుడిగా, తెలుగు కవితా ప్రపంచంలో అస్తమించని సూర్యుడిలా నిలిచిపోయిన అలిశెట్టి ప్రభాకర్‌కు నివాళులు అర్పించేందుకు మీరంతా రావాలని మనసారా కోరుతున్నాం.

---



### మహిళా శాఖ ఆధ్వర్యంలో...


## తేది: 19 జనవరి 2017, గురువారం,
## సమయం: పగలు 1.30 గం॥నుండి
## సంక్రాతి సరదాలు

సంక్రాంతి పండగంటే తెలుగు ప్రజలకు ఎంతో ఆనందదాయకమైన రోజు. ముఖ్యంగా పల్లెల్లో ఈ పండగ వేడుకలు ఎంతో ఘనంగా జరుగుతాయి. పల్లెలు, పల్లెపడుచులు అందంగా ముస్తాబవుతారు. నోములు, ముగ్గులు, ఆటలు పాటలతో తెలుగు సంస్కృతి గుభాళిస్తుంది.

మనం తెలుగేతర రాష్ట్రంలో ఉన్నప్పటికీ మన సంస్కృతిని, పండగలను, వేడుకలను నిర్వహించుకునేందుకు ఆంధ్రమహాసభ ఎంతో కృషి చేస్తోంది. ఆ సాంప్రదాయాన్నే కొనసాగిస్తూ, జనవరి14, 2017 నాడు వచ్చే సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని జనవరి 19, గురువారం నాడు పగలు 1.30 గం॥నుండి ఆంధ్ర మహాసభ ప్రాంగణంలో, మహిళా శాఖ అధ్వర్యంలో 'సంక్రాంతి సరదాలు' కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఈ కార్యక్రమంలో మహిళల కోసం ముగ్గుల పోటీలు, సరదా ఆటలు, పోటీలు ఎన్నో వేడుకలు ఉంటాయి. వాటితో పాటు మహిళల కోసం 'పసుపు - కుంకుమ' కార్యక్రమం నిర్వహించి, ముత్తయిదువులకు కానుకలు కూడా అందచేస్తారు.

ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ, వేడుకల్లో క్రియాశీలక పాత్ర పోషించి, బహుమతులు, కానుకలు పొందాలనీ మహిళాశాఖ అధ్యక్షురాలు యత్తం లత, కార్యదర్శి సోమల్ లత కోరుతున్నారు. ఆంధ్రమహాసభ కార్యవర్గం తరపున కూడా మీకు ఇదే మా ఆహ్వానం. తప్పకుండా పాల్గొనండి..! మన తెలుగువారి సంస్కృతిని పరిరక్షించండి..!!

## తేది: 22 జనవరి, 2017, ఆదివారం సా॥ 7.00 గం॥ నుండి
## ప్రముఖ కవి రామా చంద్రమౌళికి
## జీవన సాఫల్య పురస్కారం



సాహిత్యం అంటే సమాజానికి దర్పణం లాంటిది. సమాజం అంటే మనిషే కదా..! మనిషి చుట్టూ తిరిగేది, మనిషిలో వెలుగులు నింపేది, నిత్య చైతన్యభరితంగా మార్చేది, సరికొత్త దృష్టికోణాన్ని అందించేదే సాహిత్యం. మనిషిలోని మనిషిని తట్టిలేపే సాహిత్యాన్ని ప్రోత్సహించడం సాహితీ సంస్థల కర్తవ్యం. అదికూడా వలస క్షేత్రంలో మాతృభాషను, మాతృభాషలోని సాహిత్యాన్ని కాపాడుకోవడం అనివార్య బాధ్యతవుతుంది.

ఈ గురుతర బాధ్యతని ఆంధ్ర మహాసభ గత తొమ్మిది దశాబ్దాలుగా నిరంతరంగా నిర్వహిస్తూనే ఉంది. తెలుగు సాహితీవేత్తలను ముంబైకి రప్పించి స్థానిక రచయితలకు స్ఫూర్తినందించడం, స్థానిక రచయితల కోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం, సాహితీవేత్తలను తగినరీతిలో గౌరవించడం, భాషాప్రయుక్త కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం లాంటి ఎన్నో అంశాలవారిగా సేవలందిస్తోంది.

ఈ కోవలోనే గత సంవత్సరం నుండి ఒక ప్రముఖ తెలుగు సాహితీవేత్తకు 'జీవన సాఫల్య పురస్కారం' అందిస్తోంది. ఆంధ్ర మహాసభ స్థాయిని నిలుపుకునేలా, మహారాష్ట్ర నుండి ఒక ప్రతిష్ఠాత్మక పురస్కారంగా నిలిపేందుకు ఈ 'జీవనసాఫల్య పురస్కారం' ను ప్రదానం చేస్తున్నాం. గత సంవత్సరం తెలుగు సాహితీ శిఖరం ఆచార్య డా॥ఎన్. గోపిగారికి ఈ పురస్కారాన్ని ప్రదానం చేసాం.

ఈ సంవత్సరం ఈ 'జీవన సాఫల్య పురస్కారాన్ని' ప్రముఖ కవి, కథకుడు, విద్యావేత్త, డా॥రామా చంద్రమౌళికి అందిస్తున్నాం. 22 జనవరి, 2017 నాడు ఆంధ్రమహాసభ వేదికపై అందించే ఈ అవార్డు కార్యక్రమానికి మీరంతా విచ్చేసి విజయవంతం చేయాలనీ, తెలుగు భాషా వికాసానికి, సాహితీ సంరక్షణకు మేం చేస్తున్న కృషికి ఊతం అందించాలనీ, రచయితలు, కవులు, భాషాభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలనీ కోరుతున్నాం.

(డా॥ రామా చంద్రమౌళి గురించి సంక్షిప్త పరిచయం ఈ సంచికలోనే పొందు పరిచాం. గమనించగలరు.)

## ఆంధ్ర మహాసభ క్రికెట్ జట్టు ఎంపిక

మహారాష్ట్రలోని తెలుగు యువతలో క్రీడా స్ఫూర్తి నింపేందుకు మహాసభలో వాలీబాల్, క్రికెట్, చదరంగం, స్కేటింగ్, క్యారం లాంటి ఆటల్ని ప్రోత్సహిస్తున్న విషయం మీకు తెలిసిందే. ఇటీవలే అంటే డిసెంబర్ 13, 2016 నాడు క్రికెట్ జట్టు ఎంపిక జరిగింది. మాటుంగా జింఖానా మైదానంలో జరిగిన ఈ ఎంపికలో దాదాపు 30 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు ఈ ఎంపిక జరిగింది. క్రికెట్‌లో నిపుణులైన తెలుగేతర సెలెక్టర్‌ల సమక్షంలో నిష్పక్షపాతంగా సాగిన ఈ ఎంపికలో ఈ క్రింది క్రీడాకారులు ఎంపికయ్యారని తెలియజేయడానికి ఎంతో సంతోషిస్తున్నాం.

ఈ ఎంపికైన జట్టు ముంబైలో జరిగే అన్ని టోర్నమెంటుల్లో పాల్గొంటుంది. గతంలో కూడా మన టీం ఎన్నో పురస్కారాలు పొంది ఆంధ్రమహాసభ గౌరవానికి వన్నె తెచ్చింది. ఈ సారి కూడా ఈ నూతన జట్టు పలు టోర్నమెంటుల్లో పాల్గొని విజయం సాధించి మహాసభ పేరును నిలబెట్టాలని శుభాకాంక్షలు తెలుపుదాం.

1. **చిలుక వినాయక్** – కెప్టెన్
2. **సర్గం రోహిత్** – బ్యాట్స్‌మ్యాన్
3. **మేక వైభవ్** – బ్యాట్స్‌మ్యాన్
4. **వేముల రిషికేశ్** – బ్యాట్స్‌మ్యాన్
5. **ప్రతీక్ శంకర్** – బ్యాట్స్‌మ్యాన్
6. **బగ్గా శరత్** – బ్యాట్స్‌మ్యాన్
7. **సురుకుట్ల రోషన్** – బ్యాట్స్‌మ్యాన్
8. **సంగం రిషభ్** – బ్యాట్స్‌మ్యాన్
9. **కృష్ణారావు** – బౌలర్
10. **దంతాల విలాస్** – బౌలర్
11. **ఉసామా సయ్యద్** – బౌలర్
12. **అఖిల్** – బౌలర్
13. **వంగ సిద్ధేశ్వర్** – బౌలర్
14. **సెరివెల్ల తిరుపతి** – బౌలర్
15. **గుంటి లక్ష్మణ్** – బౌలర్
16. **కల్లూరి ఉపేందర్** – బౌలర్

## భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు
## తేది: 26 జనవరి, 2017, గురువారం
## ఉదయం 10.00 గంటలకు




భారత దేశ స్వాతంత్ర్యానంతరం భారతీయులకు ప్రత్యేక రాజ్యాంగం ఉండాలని నిర్ణయించుకొని అప్పటి ప్రభుత్వం డా॥బాబా సాహెబ్ అంబేద్కర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ భారత పౌరుల అవసరాలకు, హక్కులకు, బాధ్యతలకు అనుగుణంగా అద్భుతమైన రాజ్యాంగాన్ని నిర్మించారు. ప్రపంచంలోని అతి గొప్ప రాజ్యాంగంలో భారత రాజ్యాంగానికి చోటు లభించింది.

స్వాతంత్ర్య వేడుకల్ని ఎంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటామో, భారత రాజ్యాంగం అమలైన రోజును కూడా ప్రతి సంవత్సరం '26 జనవరినాడు గణతంత్ర దినోత్సవం' గా అంతే ఘనంగా జరుపుకుంటాం. జాతీయ పర్వదినమైన ఈ దినోత్సవాన్ని ఆంధ్రమహసభలో ఎంతో గౌరవప్రదంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. 26 జనవరి నాడు ఉదయం 10.00 గంటలకు అధ్యక్షుడు మంతెన రమేశ్ పతాకావిష్కరణ గావిస్తారు. కావున మీరంతా ఆ రోజు విచ్చేసి మహాసభలో జరిగే గణతంత్ర దినోత్సవాల్లో పాల్గొని భారత పౌరులుగా మీ కర్తవ్యాన్ని నిర్వహించాలనీ కోరుకుంటున్నాం.

## ముంబయి తెలుగు కవి
## గాలి మురళీధర్‌కు తేజ అవార్డు




రెండు తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ సాహితీ సంస్థగా పేరుపొందిన 'తేజ ఆర్ట్స్ క్రియేషన్స్' వారి దశమ వార్షికోత్సవ సందర్భంగా ఆంధ్ర మహాసభ సాహిత్య మరియు క్రీడా విభాగ సంయుక్త కార్యదర్శి, ముంబై తెలుగు కవి గాలి మురళీధర్‌కు 'తేజ ఆత్మీయ సాహితీ పురస్కారాన్ని' ప్రదానం చేశారు. 18 డిసెంబర్, 2016 నాడు ఆలేరు లోని పద్మావతి ఫంక్షన్ హాలులో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, సభాధ్యక్షులుగా డా॥నందిని సిద్ధారెడ్డి, గౌరవ అతిథిగా నేటి నిజం దినపత్రిక బైస దేవదాసు తదితరులు పాల్గొన్నారు.

గాలి మురళీధర్ ఆంధ్ర మహాసభతో పాటు పలు తెలుగు సంస్థల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. బాల్యం నుండి సాహిత్యం అంటే ఎంతో మక్కువ కలిగిన మురళీధర్ గత సంవత్సరమే 'తీరం వేటలో' అనే కవితా సంపుటి వెలువరించారు.

ముంబైలో బలమైన కవిత్వం రాస్తున్న వారిలో గాలి మురళీధర్ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్నారు. పురస్కారం పొందిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'తెలుగేతర రాష్ట్రాల్లో ఉండే కవులు, రచయితలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ, ముంబైలో ఉంటున్న కవులను గుర్తించి అవార్డును అందిస్తున్న తేజ ఆర్ట్స్ క్రియేషన్ వారికి, ముఖ్యంగా సంస్థ నిర్వాహకులు డా॥ పోరెడ్డి రంగయ్య గారికి ధన్యవాదములు..' అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ కవి డా॥సుద్దాల అశోక్ తేజ, డా॥నలిమెల భాస్కర్, పొట్లపల్లి శ్రీనివాసరావు, సాధన నరసింహాచార్య, శిష్టా మాధవి, డా॥పెరుగు రామకృష్ణ, అభినవ శ్రీనివాస్ తదితరులకు కూడా పురస్కారాలు అందచేశారు. ఎందరో ప్రముఖులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి ముంబై నుండి ఆంధ్రమహాసభ అధ్యక్షులు మంతెన రమేశ్, ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, మహాసభ కార్యవర్గ సభ్యులు నక్క మనోహర్, దర్పణం సహ సంపాదకులు ఏవీ అనంతరాం, మహారాష్ట్ర సాక్షి దినపత్రిక ఇంచార్జి గుండారి శ్రీనివాస్ తదితరులు కూడా హాజరయ్యారు.

జనవరి 12 నాడు నిండు పౌర్ణమి సందర్భంగా నిర్వహిస్తున్న ఎన్నీల ముచ్చట్లు కార్యక్రమ నేపథ్యంలో...




# అక్షర క్షిపణి



## అలిశెట్టి ప్రభాకర్

– సంగెవేని రవీంద్ర

'మరణం నా చివరి చరణం కాదు
మౌనం నా చితా భస్మం కాదు
నిర్విరామంగా నిత్యనూతనంగా
కాలం అంచున చిగురించే నెత్తుటి ఊహను నేను...'

'అతడొక కవిత్వ మాంత్రికుడు' అని జయధీర్ తిరుమల్‌రావు కితాబునిచ్చినా, 'తెలుగు సాహిత్యంలో అతడొక జాతీయ జెండాలాంటివాడు' అని కె.వి.నరేందర్ పొగిడినా అది అలిశెట్టి ప్రభాకర్ గురించే అని ఇట్టే అర్థమవుతుంది. తెలుగు కవిత్వంలో ఎలాంటి పరిచయం అక్కరలేని కలం యోధుడు అలిశెట్టి ప్రభాకర్. ఆయన ప్రతి అక్షరం తుపాకీ తూటాలాంటిదే. అయితే, ఈ తూటా... బూర్జువాల, పెట్టుబడిదారుల గుండెల్ని చీల్చి పీడిత ప్రజల పక్షాన విరబూసిన ఎర్రమందారం.

అలిశెట్టి ప్రభాకర్ ప్రయత్నపూర్వకంగా కవిగా ఎదగలేదు. కష్టాలు, కన్నీళ్ళు, వ్యవస్థలోని అవస్థలు, దోపిడీదారుల అక్రమాలు, అసహాయుల ఆక్రందనలు ఆయనను కవిగా మార్చాయి. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ తరువాత ఎక్కువగా కోట్ చేయబడ్డ కవి అలిశెట్టి ప్రభాకర్. ఇప్పటికీ ఆయన కవితలు కాలానుకూలంగానే ఉన్నాయంటే ఆయన ఎంత దార్శనికుడో అర్థం చేసుకోవచ్చు.

జగిత్యాలలో చినరాజం, లక్ష్మీ దంపతులకు జనవరి 12, 1954లో కన్ను తెరిచిన ప్రభాకర్, జనవరి 12, 1993లో మరణించారు. అయితే మరణించక ముందే తన మరణం గురించి ఒక పవర్‌ఫుల్ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

అని ప్రకటించుకున్నారు. ఇది ఒక కలం యోధుడు మాత్రమే చెప్పగలడేమో..! కలం కవాతును ఊహాలోకానికి అంకితం చేయకుండా ప్రజల పక్షాన నిలబడి, కష్టాలనే సిరాగా నింపుకునే కలంగా మారి, పీడితుడ్ని అణ్వాయుధంగా మార్చి, శత్రువునే పాదధూళిగా చేసి, కన్నీళ్ళకు కర్తవ్యాన్ని నిర్దేశించిన వాడు ప్రభాకర్.

కరీంనగర్‌లో ప్రాథమిక విద్య పూర్తి చేసిన ప్రభాకర్ ఇంటర్ కోసం సిద్ధిపేటలో ఉన్న అక్కాబావ గారింటికి వెళ్ళాడు. కానీ అక్కడ సర్దుకోలేక తిరిగి జగిత్యాల్ చేరుకున్నాడు. అప్పటికే తండ్రి చనిపోవడంతో కుటుంబ బాధ్యతను తలపై వేసుకున్నాడు. ప్రభాకర్‌కు చిత్రలేఖనమన్నా, ఫోటోగ్రఫీ అన్నీ ఎంతో ఇష్టం. ఆ ఇష్టాన్నే కుటుంబ పోషణకు ఆధారంగా వాడుకొని, జగిత్యాలలో 'పూర్ణిమ స్టూడియో' తెరిచాడు. పెన్సిల్‌తో అద్భుతమైన రేఖాచిత్రాలు గీసేవాడు. మిత్రుల ప్రోత్సాహంతో కవితలక పెన్సిల్‌తో బొమ్మలు గీయడం మొదలెట్టాడు, ఆ రకంగా కవిత్వం పై ఆయనకు మక్కువ మొదలైంది. కవితలకు ఆయన గీసిన చిత్రాలు 'చిత్రకవితలు' గా ఒక సంచలనాన్ని సృష్టించాయి. ఆయన రాసిన మొదటి కవిత 'పరిష్కారం' ఆంధ్ర సచిత్ర వారపత్రికలో 1975లో అచ్చుయింది.

ఒకవైపు ఫోటో స్టూడియో నిర్వహిస్తూనే 'మంటలు' పత్రికను తీసుకొచ్చేవాడు. ప్రపంచ చరిత్రలో చెదిరిపోని ఉద్యమంగా, రష్యా గోడల మీదికి నినాదంగా ఎక్కిన 'జగిత్యాల జైత్రయాత్ర' (1978) ప్రభాకర్‌పై ఎంతో ప్రభావాన్ని చూపింది. ఆయన కలం నిప్పులు కురిపించడం మొదలెట్టింది. ఫలితంగా నిర్బంధానికి, పీడనకు గురయ్యాడు. తప్పని పరిస్థితుల్లో కరీంనగర్‌కు మకాం మార్చాడు. అక్కడ 'శిల్పి'పేరుతో స్టూడియో తెరిచాడు. కానీ ఎక్కువ కాలం కరీంనగర్‌లో నిలవలేకపోయాడు.

1982లో భార్య, ఇద్దరు పిల్లలతో హైదరాబాద్ చేరుకున్నాడు. అప్పటికే కవిగా ఆయన పేరు మారుమ్రోగుతోంది. 'చురకలు' పేరుతో ఆయన రాసిన రెండు లైన్ల మినీ కవితలు క్షిపణులుగా అక్రమార్కుల గుండెల్ని పేల్చి వేశాయి. 1979లో మంటల జెండాలు వెలువరించారు. ఆంధ్రజ్యోతిలో ఆయన నిర్వహించిన శీర్షిక 'సిటీ లైఫ్' ప్రతి కవితా హృదయాన్ని గెలుచుకుంది. సిటీ లైఫ్ పేరుతో ఆయన రాసిన మినీ కవితలు మహామహులైన సాహితీవేత్తలను ఉలిక్కిపడేలా చేశాయి. కుంచెతో, కెమెరా లెన్స్‌తో, కలంతో ఆయన తన జీవితాన్ని తెలుగు సాహిత్యానికే అంకితం చేశాడు. సృజనలాంటి పత్రికకు ముఖచిత్రాలు కూడా వేశాడు.

ఆయన తన కవితలతో దోపిడి, దౌర్జన్యాలకు ప్రతీకలైన అన్ని రంగాల వారిని ఏకిపారేశాడు. రాజకీయం వ్యంగ్యాస్త్రం వేస్తూ,

**'వాడు ముందే వాన పాము**
**వాడి ముద్దెటో మూతెటో...'**

అంటూ పచ్చి నిజాన్ని మరింత పచ్చిగా చెప్పాడు. న్యాయవాదుల గురించి రాస్తూ,

**'న్యాయాన్ని ఏ కీలుకాకీలు**
**విరిచే వాడే వకీలు...'**

అంటూ సూటిగా ఎత్తి చూపాడు. ఆయన కవిత్వంలో ప్రతి అక్షరం ఒక అద్భుతమైన కొటేషన్‌గా నిలిబడి పోయింది,

ప్రభాకర్‌లో కవిత్వం నిప్పుల వానగా ఉన్నప్పటికీ ఆయనలో ఒక పసి హృదయం, ఒక తడి గుండె కొట్టుకుంటూ వుండేది. వేశ్య గురించి ఆయన రాసిన...

**తాను శవమై**
**ఒకరికి వశమై**
**తనువు పుండై**
**ఎప్పుడూ ఎడారై**
**ఎందరికో ఒయాసిస్సై ...**

అంటూ ఆర్ధ్రతను పొంగించాడు.

## అలిశెట్టి ప్రభాకర్ కవిత

### అంతు చూద్దాం

పత్రికల్లో రోజుకో తీరు
అక్షరాల ఆసనాలేసుకునే
రాజకీయప్పురుగుల్నీ...

సినీస్టార్ల చర్మాన్నీ
వాల్‌పోస్టర్లా అంటించి
ఎరచూసే చిత్రసీమ నక్కల్నీ...

ప్రభుత్వ కార్యాలయాల
ఫైళ్ళ కింద పాకే
లంచగొండి తేలుకొండిల్నీ...


కాటేసే నాగుపాములా
పడగెత్తిన బంగళాల
ఘరానా వర్తకుల విషపుకోరల్నీ...

అధికార జలాశయాల్లో విర్రవీగే
నియంతృత్వపు మొసళ్ళనీ...

ఇంకా చాలా వాటిని
నామరూపాల్లేకుండా
ధ్వంసం చేయాలంటే

ముందు

ధైర్యం వీర్యం కోల్పోయిన
ఈ జాతి నపుంసకుల్ని
మనకి దూరంగా ఉంచడం మంచిది...



ఈ నాలుగు పంక్తుల కవిత తర్వాత వేశ్య గురించి ఇక ఏ కవి రాయక్కరలేదు. ఇలా రాయడం హృదయం ఉన్న కవికే సాధ్యం. ప్రభాకర్‌కు హృదయం ఉంది. కవిత్వంలో వెలిగిపోతు న్నప్పటికీ ఇంటిలో పేదరికం వికృతనాట్యం చేస్తూనే ఉంది. కానీ ఆయన దాన్ని ఎప్పుడూ పట్టించుకోలేదు. పేదరికాన్నే కాదు ఆయన ఆరోగ్యాన్ని కూడా అంతగా లెక్కచేయలేదు. రాస్తూనే ఉన్నాడు. అగ్నిపూలు పూయిస్తూనే ఉన్నాడు. మంటల జెండాలు ఎగరేస్తూనే వున్నాడు.

ఆయన రాజకీయాల్ని బాగా అసహ్యించుకునేవాడు. రాజకీయ నాయకుల్ని ఎక్కడికక్కడ కడిగి పారేసేవాడు. ఆయన అలితి అలితి పదాలతో అద్భుతమైన కవిత్వాన్ని రాస్తున్న తీరును చూసి సినిమాల్లో కూడా అవకాశం వచ్చింది. కానీ అందుకు ఆయన ససేమిరా అన్నాడు. సినిమాల్లో ఎంట్రీ అయితే ప్రభాకర్ వద్ద నేడు డబ్బు, పరపతి, హెూదాతో పాటు ఆయన ప్రాణాలతో బతికి వుండేవాడు. కానీ తన కవిత్వాన్ని పేదలకే అంకితం చేశాడు తప్ప పెట్టుబడిదారులను దరిదాపులకి రానియ్యలేదు.

దేశ స్వాతంత్ర్యాన్ని గురించి ఆయన రాసిన రెండు లైన్ల కవిత సునామీలాగా మెదళ్ళను బ్రద్దలు చేస్తుంది.

**'ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది**
**1947లో...**
**44 ఏండ్ల ఆకలి నిరుద్యోగం కలిసి**
**మనకిచ్చింది ఏకే47...'** .... ఇంత ఘాటుగా కవిత్వం రాయడం ఒక్క అలిశెట్టికే సాధ్యం..

ఆయన రాసిన పుస్తకాలన్నీ ఆయన మరణానంతరం ఆయన మిత్రులు ఒక సంకలనంగా తీసుకు వచ్చారు. జగిత్యాలలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించి ఆయన మిత్రులు ఆయన కవిత్వానికి పట్టాభిషేకం చేశారు.

ఈ దేశంలో కష్టాలు, కన్నీళ్ళు ఉన్నంత వరకు, దోపిడీ, దౌర్జన్యాలు ఉన్నంత వరకు ఆయన నిప్పును రగిలిస్తూనే వుంటాడు. అక్షర క్షిపిణుల్ని కురిపిస్తూనే ఉంటాడు. బడుగు జీవుల్లో ఉత్తేజాన్ని నింపుతూనే ఉంటాడు.

అత్యంత పేదరికంలో ఆయన దేహానికి క్షయ సోకింది. సరైన వైద్యం అందకా, ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడం వల్లా, ఒకవైపు రక్తం ముద్దలు కక్కుకుంటూ మరో వైపు అక్షర ఫిరంగులు పేలుస్తూనే కన్నుమూశాడు. జనవరి 12, 1954లో పుట్టిన అలిశెట్టి ప్రభాకర్, జనవరి 12, 1993లో మనందరికీ శాశ్వతంగా దూరమయ్యాడు. ఆయన జయంతి, వర్ధంతి ఒకే రోజు జరుపుకోవడం ఒక వైచిత్రి.. ఆయనకు కన్నీటి నివాళి..!

❋❋❋

సాహితీ దర్పణం

# నిఘా

- గొండ్యాల రమేశ్

నిఘా... నిఘా... నిఘా
ఊగే ఆకులపై... రేగే ఆశలపై
పొడిచే పొద్దుపై... వీచే గాలిపై...
నిఘా... నిఘా... నిఘా...

నడిచే కాళ్ళపై... విడిచే చెప్పులపై
చూసే కళ్ళపై... కదిలే కన్రెప్పలపై
విప్పే పెదవులపై... పాడే పాటలపై
నిఘా... నిఘా... నిఘా...

మిత్రుల కరచాలనంపై
కలాల కదలికలపై
ఆకలి మంటలపై
ప్రశ్నించే గొంతులపై
చివరాకరికి
మిణుగురు పురుగులపై కూడా
నిఘా... నిఘా... నిఘా...


స్వేచ్ఛకు సంకెళ్ళు వేయాలనీ
నిఘాల నీడలతో వెంటాడుతున్నావా...?
వేస్తాననీ మురిసిపోతున్నావా...?

హా...హా...హో...హో....హో


నీకు నువ్వే నిత్యం భయపడుతూ
భయపెడుతున్నాననీ భ్రమిస్తూ
నిద్రలేని రాత్రుల్లో నిప్పులాంటి
నిజాన్ని మరిచిపోతున్నావు...

అసత్యాల గాలి రథాలపై ఊరేగాలనీ
సత్యాల ఉక్కు సంకల్పాన్ని మింగెయ్యాలనీ
నువ్వెన్ని వక్రవ్యూహాలు పన్నినా
అరె భై...
అది నిప్పు.. అది నిప్పే
నింగిపై కూడా
జయకేతనం ఎగరేస్తుంది...!!

❋❋❋



andhra
authentic andhra taste spices
నూతన సంవత్సర మరియు సంక్రాంతి
శుభాకాంక్షలు
తెలుగు రుచులు
ముంబయి మరియు నవి ముంబయి
తెలుగు వారికి శుభవార్త
రుచికరమైన పసందైన
తెలుగు వంటకాల
కాటెరింగ్ సర్వీస్
ప్రారంభించ బడినది
రోజువారి క్యారియర్,
పుట్టినరోజు పార్టి మరియు
ఏ ఇతర కార్యక్రమములకైన
సంప్రదించ గలరు
అల్లం నాగేశ్వర రావు
9029434560
9833434572
anr28@rediffmail.com



# సంతోషాన్నిచ్చే పండగ సంక్రాంతి

**సూ**ర్యుడు మకర రాశిలోకి ప్రవేశించే కాలమే మకర సంక్రమణం. మకర సంక్రమణం నుండి ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభమవుతుంది. పన్నెండు నెల సంవత్సర కాలంలో ఆరు నెలల దక్షిణాయణము దేవతలకు ఒక రాత్రి, ఆరు నెలల ఉత్తరాయణము దేవతలకు ఒక పగలు. కనుక దేవతలు మేలుకునే కాలం ఉత్తరాయణ పుణ్యకాలం కనకనే ఉత్తరాయణం వరకు ఎదురు చూసి ఉత్తరాయణం ప్రవేశించిన తర్వాతే తనువును చాలించాడు భీష్ముడు.

కల్పద్రుమం అనే గ్రంథంలో సంక్రాంతిని ఇలా నిర్వచించారు.

**'తత్ర మేషాధిషు ద్వాదశి రాశి క్రమణేషు సంచరత:**
**సూర్యస్య పూర్వాస్మాద్రాశే ఉత్తర: రాశౌ సంక్రమణ ప్రవేశ:'**

సూర్యుని చలనంలో ఘట్టాలు నాలుగు... అవి మేష, తుల, కటక, మకర సంక్రమణాలు. వీటిలో మకర సంక్రమణాన్ని 'సంక్రాంతి పండగ'గా వ్యవహరిస్తారు. మార్గశిరం పూర్తి కాగానే ఉత్తరాయణం మొదలవుతుంది. ఉత్తరాయణ పుణ్యకాలం లో చేసే ఏ దానమైన శ్రేష్టమైనదని అంటారు. ధాన్యం, ఫలాలు, విసనకర్ర, వస్త్రం, కాయగూరలు, దుంపలు, నువ్వులు, చెరకు మొదలైనవి దానం చేస్తారు.

సంక్రాంతి వేడుకల్లో భోగికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సాధారణంగా ఇది జనవరి 14 నాడు జరుపుకుంటారు. ఈ రోజున ఉదయం 3 – 4 గంటల మధ్యలో అందరూ లేచి భోగిమంటలు వెలిగిస్తారు. ఇంట్లో ఉండే చీపుర్లూ, తట్టలూ, విరిగిపోయిన బల్లలూ, వగైరాలను వదిలేసి, కొత్తవాటితో నిత్య నూతన జీవితాన్ని ఆరంభించటానికి గుర్తుగా కూడా ఈ రోజున భోగి మంటలు వెలిగిస్తారు.

సాయంత్రం పూట భోగి పళ్ళ పేరంటాలు ఏర్పాటు చేస్తారు. ఇక్కడ పేరంటాళ్ళు, బంధువులు సమావేశమై రేగి పళ్ళు, శనగలు, పూలు, చెరుకు గడలు, కొన్ని నాణాలను కొత్త బట్టలు వేసుకున్న చిన్నారులపై ఆశీర్వాద సూచకంగా కుమ్మ రించి దిష్టి తొలగిస్తారు. ఈ పేరంటానికి వచ్చిన వారందరికీ తాంబూలాలు, బట్టలు, పసుపు కుంకుమలు పెట్టడం ఆనవాయితీ.

రెండవ రోజైన సంక్రాంతి నాడు పాలు పొంగించి, దాంతో స్వీట్సు చేసుకుంటారు. దాదాపు అందరి ఇళ్ళల్లో సకినాలు, అరిసెలు, జంతికలు, గారెలు మొదలైన వంటకాలు చేసుకుంటారు. కొత్త బట్టలు వేసుకొని ఆనందిస్తారు. ఈ రోజున పిత్రు దేవతలకు తర్పణాలు వదులుతారు.

సంక్రాంతి రోజున కళ్ళకు ఇంపైనా మరోదృశ్యం మనల్ని మైమరిపింప చేస్తుంది. గంగిరెద్దుల వారు చక్కగా, అందంగా గంగిరెద్దును అలంకరించి, ఇంటింటికి తిప్పుతూ, డోలు, సన్నాయి రాగాలకు అనుగుణంగా వాటి చేత చేయించే

నృత్యాలు చూడటానికి చాలా రమణీయంగా ఉంటాయి. మనం ఇచ్చే కానుకలకు ఆ గంగిరెద్దులు తలలూపుతూ, ముందటి కాళ్ళతో నేలపై వంగి మనకు ధన్యవాదములు తెలుపుతున్నప్పుడు మన ఒళ్ళు పులకరిస్తుంది. 'అయ్యగారికి దండం పెట్టు... అమ్మగారికి దండం పెట్టు..' అంటూ గంగిరెద్దుల వాళ్ళు పాడే పాటలకు మనం తన్మయత్వం చెందుతాం.

అప్పుడే వస్తాడు మనకు సుపరిచితులైన హరిదాసుల వారు. హరిలో రంగ హరీ అనుకుంటూ నడినెత్తిపై నుంచి నాసిక దాకా తిరుమణి పట్టెలతో, కంచు గజ్జెలు ఘల్లుఘల్లుమంటూ చిందులు త్రొక్కుతూ, చేతుల్లో చిరుతలు కొడుతూ, కోడిగుడ్డులాంటి బోడి తలపై రాగి అక్షయపాత్ర కదలకుండా హరిదాసు ప్రత్యక్షమవుతాడు.

మూడో రోజైన కనుమ వ్యవసాయంలో తమకు ఎంతో చేదోడు వాదోడుగా ఉన్నందుకు పశువులకు శుభాకాంక్షలు తెలుపటానికి జరుపుకుంటారు. ఇదే సమయంలో కొందరు వనభోజనాలకు వెళుతారు. కనుమ నాడు మినుము తినాలని సామెత. అందుకే ఆ రోజు గారెలు, ఆవడలు చేసుకుంటారు. కనుమ మరునాటిని ముక్కనుమ అంటారు. దక్షిణ భారత దేశంలో ఈ పండుగను మూడు రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారత దేశంలో మాత్రం ఈ పండగ రెండో రోజును మకర సంక్రాంతి లేదా లోరి అనే పేరుతో ఒక్కరోజు మాత్రమే జరుపుకుంటారు.

తమాషా విషయం ఏమిటంటే కనుమ రోజు కొందరు తప్పని సరిగా మాంసాహారం భుజిస్తారు. ఇంకో ఆనవాయితీ ఏమిటంటే ఆ రోజు ఎవ్వరు కూడా ఎక్కడికీ ప్రయాణాలు చేయరు. కారణమేమైనా అదో సాంప్రదాయంగా వస్తోంది.

సంక్రాంతి సందర్భంగా ముగ్గులు వేయడం అందరికీ తెలుసు. అదో ఆచారం అనుకుంటాం కానీ వాటి వెనక పెద్ద తతంగమే ఉంది. రాళ్ళూ రప్పలు లేకుండా ఒక పద్ధతిలో అలకబడిన నేల, మేఘాలు లేని ఆకాశానికి సంకేతం. ఒక పద్ధతిలో పెట్టబడిన చుక్కలు రాత్రి వేళ కనిపించే నక్షత్రాలకు సంకేతం. చుక్కల చుట్టూ తిరుగుతూ చుక్కలను గళ్ళలో ఇమిడ్చే ముగ్గు ఖగోళంలో ఎప్పటికప్పుడు కనిపించే మార్పులకు సంకేతం. ఎంత పెద్దదైనా చిన్నదైనా ముగ్గు మధ్యలో గడిలో పెట్టే చుక్క సూర్య స్థానానికి సంకేతం. ఇంకొక దృక్పథంలో గీతలు స్థితశక్తికి (స్టాటిక్ ఫోర్స్), చుక్కలు గతిశక్తీ (డైనమిక్ ఫోర్స్)కు సంకేతాలనీ, ముగ్గులు శ్రీ చక్ర సమర్పణా ప్రతీకలని శక్తి తత్వవేత్తలు అంటారు. తొమ్మిది గడుల ముగ్గులు నవగ్రహాలకు సంకేతాలని కూడా చెబుతారు.


ఈ పండగ నాడు పెట్టే గొబ్బెమ్మలు కూడా శ్రీకృష్ణుని భక్తురాళ్ళైన గోపికలకు సంకేతమని కూడా అంటారు. పెళ్ళికాని ఆడపిల్లలు గొబ్బెమ్మలు పెట్టి వాటి చుట్టూ చేసే నృత్యం కన్నుల పండగగా ఉంటుంది. భోగి మంటలు, భోగిపళ్ళు, తిల తర్పణం లాంటి ఎన్నో ప్రత్యేకతలన్న సంక్రాంతి తెలుగువారికి ఎంతో ప్రీతిపాత్రమైన పండగ. సంవత్సరంలో నల్లనువ్వుల్ని ఎప్పుడూ వాడరు. కానీ సంక్రాంతి రోజున నల్లనువ్వులతో పితృదేవతలకు తర్పణం చేయడం ఎక్కువగా చేస్తుంటారు.

పండగ ఏదైనా హృదయాల్లో ఆనందం నింపడమే ప్రధాన లక్ష్యంగా ఉంటుంది. ఈ సంక్రాంతి సందర్భంగా మీ అందరి హృదయాల్లో ఆనందం ఏరులై పొంగాలనీ, ఈ ఇంటిల్లిపాది సంతోషంగా ఉండాలని కోరుకుంటూ సంక్రాంతి శుభాకాంక్షలందిస్తున్నాం.

## సభ్యులకు కొన్ని సూచనలు

- మీ చిరునామాగానీ, ఫోన్ నంబర్‌గానీ మారితే మాకు వెంటనే రాసి పంపండి.
- దర్పణంలో ప్రచురణార్థం కవితలు, జోక్స్, వింతలు, విశేషాలు, చిన్న చిన్న కథలు, వ్యాసాలు, విశ్లేషణలు, సమీక్షలు రాసి పంపండి. ప్రచురణకు అర్హమైన వాటిని అవసరం వస్తే తగిన మార్పులు చేసి ప్రచురిస్తాం.
- సభ్యులు ఏదైనా సామాజిక, సాంస్కృతిక, సాహితీ, క్రీడా, విద్యలాంటి రంగాల్లో ఏవైనా అవార్డులు, రివార్డులు పొందినట్లయితే మాకు తెలియరాయండి. వీలైతే అందుకు సంబంధించిన ఫోటో కూడా పంపండి. ప్రచురిస్తాం.
- రచనలు తమ స్వంతమనీ హామీ పత్రం జతచేయండి.
- ప్రచురణ విషయంలో సంపాదక వర్గానిదే తుది నిర్ణయం. వాదోపవాదాలకు తావులేదు.
- సభ్యులకు చెందిన పెళ్ళిరోజులు, పుట్టిన రోజుల గురించి ముందస్తుగా మాకు తెలియచేస్తే ఉచితంగా ప్రచురిస్తాం.
- సభ్యుల కుటుంబాలకు చెందిన సంతాప వార్తలు కూడా ప్రచురిస్తాం.
- న్యాయసంబంధిత వాదాపవాదాలన్నీ ముంబై న్యాయాలయాల వరకే పరిమితం.

**ఈ దర్పణం పత్రిక ఆంధ్రమహాసభ సభ్యుల మనోదర్పణానికి దర్పణం కావాలన్నదే మా ఆకాంక్ష, ఆశయం.**


భోగి మంటలు.. రేగుపళ్ళు.. మంచు బిందువులు..
ముత్యాల ముగ్గులు.. గొబ్బెమ్మలు.. కళ కళలాడే వాకిళ్ళు..
డూ డూ బసవన్నలు.. సన్నాయి రాగాలు.. చెరకు గడలు.. పొంగేపాలు..
అంధమైన ఈ సంక్రాంతి మనందరికీ శుభం చేకూర్చాలని కోరుకుంటూ...
మిత్రులకు శ్రేయోభిలాషులకు....
నూతన సంవత్సర, మకర సంక్రాంతి మరియు
గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
భవదీయుడు,
వాసాల శ్రీహరి (వంశీ)
ట్రస్టీ
ది బొంబాయి ఆంధ్రమహాసభ & జింఖానా
పద్మశాలి సమాజ సుధారక మండలి, వర్లీ

# హీరోలను జీరోలుగా చేసే చికున్ గున్యా




– డా॥ తాటి నరహరి

పహిల్వాన్ లాంటి ప్రదీప్, పరుగులెత్తే పద్మజ, మనుమన్ని ఆడించే మల్లమ్మ, వీరందరి వయసులో తేడాలున్నా తీవ్రమైన జ్వరం, కీళ్ళ నొప్పులు, తలనొప్పి, భరించలేని కండరాల నొప్పులు.. నడవలేక ఇంకొకరి సహాయంతో డాక్టరు క్లినిక్‌కు వచ్చినవారే...!

వీరందరిని పరీక్షించిన తర్వాత 'చికున్ గున్యా' అని రోగ నిర్ధారణ చేసి డాక్టర్ చికిత్స చేసి పంపాడు. ప్రదీప్ వాళ్ళ నాన్న మాత్రం, 'సార్..! మా వాడు బాడీ బిల్డర్ కదా... ఎప్పుడూ చికెన్ అంటే ఇష్టపడతాడు. అందుకే చికున్ గున్యా అయిందా...' అని అడిగాడు. దానిక సమాధానంగా డాక్టర్ ఒక చిరునవ్వు నవ్వి, 'కాదండి...! ఇది దోమకాటు వల్ల వచ్చింది కానీ, దీనికి చికెన్‌కు ఎలాంటి సంబంధం లేదు..' అని శెలవిచ్చారు.

ఇక వివరాల్లోకి వెళితే...

### చికున్ రావడానికి కారణాలు :

చికున్ గున్యా 'ఏడిస్ ఈజిప్ట్, ఏడీస్ ఎల్బోపిక్టస్' అనే దోమకాటు వలన వచ్చే ఓ వైరస్ వ్యాధి. ఇది ఆఫ్రికా, ఆసియా, ఐరోపా, ఇండియా, అమెరికా లాంటి 45 దేశాల్లో తన ఉనికిని చాటు చెప్పింది. సగటున ఏడాదికి దాదాపు 10 లక్షల మంది ఈ వ్యాధికి గురౌతున్నారు. ఈ దోమల వల్లనే డెంగీ కూడా వ్యాపించుట వలన తగు జాగ్రత్తలు తీసుకోవలయును. ఈ దోమలు రాత్రి కంటే పగలే ఎక్కువగా కుడతాయి. ఈ అల్ఫావైరస్ టైగర్ దోమ తీవ్రమైన వ్యాధికారకురాలు.

### చికున్ గున్యా లక్షణాలు:

ఈ జాతి దోమ కాటు వేసిన మూడు నుండి ఏడు రోజుల్లో చికున్ గున్యా లక్షణాలు కనిపిస్తాయి. జ్వరం తీవ్రత 104 డిగ్రీల వరకు, తీవ్రమైన కండరాల, కీళ్ళ నొప్పులు, నడవలేకపోవడం, తీవ్రమైన తలనొప్పి, వాంతులు లేదా వాంతులు వచ్చినట్లు ఫీలింగ్ కలగడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేగాక, చర్మం పై దుద్దర్లు (ర్యాష్0 కనిపిస్తుంది. ఇన్ని లక్షణాలు అందరిలో ఒకేసారి కనబడాలని లేదు కానీ, వారి వారి రోగ నిరోధక శక్తిని బట్టి లక్షణాలు బయటపడతాయి.

### రోగ నిర్ధారణ పరీక్షలు:

డాక్టర్లు చేసే శారీరక పరీక్షలు కాక, సీబీసీ, చికున్ గున్యా ఐజీఎమ్, డెంగీ ఎన్ఎస్ఐ, ప్రాథమికంగా చేయించాలి. చికున్ గున్యాలో డెంగీ టెస్ట్ ఎందుకని అనుమానం రావొచ్చు కానీ, కొందరిలో ఒకేసారి రెండూ వ్యాధులు వచ్చే అవకాశం కూడా ఉంది.

### మనల్ని మనం కాపాడుకోవడానికి ఏం చేయాలి...?

చికున్ గున్యాకు వ్యాక్సిన్ (టీకా) కానీ, మరేదైన నిర్ధారిత ఔషధం లేదు. కేవలం డాక్టర్లు లక్షణాలు, రోగ తీవ్రత బట్టి ఆయా లక్షణాలకే చికిత్స చేస్తారు. ఏ వ్యాధికైనా 'చికిత్స కంటే అప్రమత్తంగా ఉండడమే మేలు..' కావున, దోమలు ఉత్పత్తి కాకుండా మన ఇళ్ళల్లో, ఇంటి పరిసర ప్రాంతాల్లో నీరు నిలువకుండా జాగ్రత్త పడాలి. కావున పూలకుండీలలో, పాత టైర్లలో, ఉపయోగం లేని పాత్రల్లో నీరును నిలువచేయకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలి. మన నివాస పరిసరాల్లో గుంతలు లేకుండా చూసుకోవాలి. కిటికీల నుండి దోమలు రాకుండా దోమతెరలు వేసుకోవాలి.

సాధ్యమైనంత వరకు శరీరాన్ని పూర్తిగా కప్పుకునే విధంగా దుస్తులు ధరించాలి. పిల్లలు, గర్భవతులు, నిత్యం ఒత్తిడికి గురయ్యేవారు, దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు దీని బారిన పడే అవకాశం ఎక్కువ. అందుకని వీరు ప్రత్యేక శ్రద్ధ కనపరచటం అనివార్యం.

**చికిత్స:**

లక్షణాలు కనిపించగానే జాప్యం చేయకుండా ముందుగా మీ కుటుంబ వైద్యున్ని కలవండి. ఒకవేళ డాక్టర్ అందుబాటులో లేకుంటే ఎస్ఓఎస్‌గా పారాసిటమల్ మాత్ర వాడొచ్చు. కానీ, ఆ తర్వాత వీలైనంత త్వరగా డాక్టర్‌ను కలవాలి.

**మనం ఇంట్లో ఏం చేయాలంటే...**

**01.** పూర్తి విశ్రాంతి తీసుకోవాలి.

**02.** ద్రవ పదార్థాలు, నీరు బాగా తాగాలి.

**03.** డాక్టర్ సలహా ప్రకారం పండ్లను ముఖ్యంగా 'పపయ్య' ను ఎక్కువగా వాడాలి. ఇతర పళ్ళల్లో ఆపిల్, నారింజ లాంటివి కూడా వాడాలి.

**04.** చివరగా మీ డాక్టర్‌ను మీరు నమ్మాలి. ఒకవేళ తను హాస్పిటల్‌లో అడ్మిట్ కావాలంటే ఆలస్యం చేయకుండా చేరిపోవాలి.

❋❋❋

సాహితీ దర్పణం

# ఆ సందుక

– డా॥ మసన చెన్నప్ప

ఆ సందుక నేను
పత్తర్‌గట్టీలో పదహారు
రూపాయలిచ్చి కొన్నాను
కానీ ఇప్పటికీ దాని రూపం
చెక్కు చెదరలేదు...

అల్మారాలొచ్చాయి
సొట్టలకంతే లేదు
సూట్‌కేస్‌లొచ్చాయి
ఎన్ని చినిగిపోయాయో

ఇప్పుడా సందుకలో
నేను ఏ వస్తువూ
దాచిపెట్టను
నిజానికది ఖాళీగా ఉంటే కదా
నా జ్ఞాపకాల పుట్ట అది
పిల్లల కోడి పెట్ట అది

భాగ్య నగరంలో చదవడం నా భాగ్యమే
సెలవులు వచ్చినప్పుడల్లా
కిరాయి గదిని ఖాళీ చేసి స్వస్థలానికి వెళ్ళేవాణ్ణి
వూరికి నాల్గుమైళ్ళ దూరంలో బస్టాండు

అమ్మకు శిక్ష తప్పేది కాదు
సందుకను అమ్మే మోసేది

బస్సు ఆలస్యమైనప్పుడు
స్టాండు లేని బస్టాండులో
సందుకే నాకు సీటయ్యేది
అద్దె గదిలో అదే నా పెన్నిధి
అది రాసుకునేటప్పుడు బల్లగా మారేది

అర్థాంగి కంటే ముందుగా
నా గదిలో అడుగు పెట్టిన దేవత అది

ఆ సందుకలో ఏముంది తాతయ్యా అని
మా మనుమరాలు అడిగితే
మా అమ్మ వుంది అని చెప్పాలనిపిస్తుంది
నా విద్యార్థి జీవితానికి గట్టి సాక్ష్యం ఆ సందుక
పాత సామాన్లు అమ్మేటప్పుడు
దాని ప్రస్తావన వచ్చింది
కానీ అమ్మ గుర్తొచ్చి కళ్ళలో నీళ్ళు తిరిగాయి
ఇప్పటికీ
రోజుకొక్కసారైనా ఆ సందుకను చూడకపోతే
నాకు నిద్ర పట్టదు...

(స్థలాభావం వల్ల డా॥ మసన చెన్నప్పగారి కవిత నిడివిని కాస్త తగ్గించాల్సి వచ్చింది. క్షమించాలనీ మనవి..)

❋❋❋

# రాబోయే రోజుల్లో నిర్వహించే కార్యక్రమాల కోసం



ఆంధ్ర మహాసభలో రాబోయే రోజుల్లో నిర్వహించబోయే కార్యక్రమాల ప్రణాళికల గురించి చర్చించేందుకు ఇటీవలే ఆంధ్ర మహాసభకు చెందిన ఒక బృందం అధ్యక్షుడు మంతెన రమేశ్ నేతృత్వంలో హైదరాబాద్‌లో పలువురు ప్రముఖులతో భేటీ అయ్యారు. ప్రముఖ నటుడు, రచయిత, దర్శకుడు తణికెళ్ళ భరణి గారిని కలిసి ఒక కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా మనవి చేశారు.

సాహితీ, సంస్కృతుల పండుగగా నిర్వహించబోయే ఈ కార్యక్రమంలో తనికెళ్ళ భరణిగారు ముంబై తెలుగు ప్రజల్ని ఉత్తేజపరిచేలా, ఆనందంతో పరవశించి పోయేలా, అద్వితీయ ప్రదర్శన ఇవ్వబోతున్నారు. ఆంధ్ర మహాసభ విన్నపాన్ని ఆయన మన్నించారు. బహుశ ఫిబ్రవరిలో ఈ కార్యక్రమం అమలు కావొచ్చు. త్వరలోనే మహాసభ సభ్యులకు ఈ వివరాలు అందచేస్తాం.

అలాగే,

ముంబై పరిసర ప్రాంతాల్లో స్థిరపడ్డ దాదాపు 14 లక్షల మంది తెలుగు జనం, మహారాష్ట్ర జనాభాలో సుమారు 10 శాతం ఉన్న తెలుగువారు ముంబైతో పాటు మహారాష్ట్ర వికాసంలో తమదైన పాత్ర పోషించుకుంటూ వస్తున్నారు. గతంలో ఎందరో తెలుగువారు అన్ని రంగాల్లో అగ్రశేణికి చేరుకున్నారు. ప్రస్తుతం కూడా తెలుగువారు ఐటీ రంగంతో పాటు విద్య, వైద్య, సామాజిక, సాహిత్య రంగాల్లో ఎంతో ముందంజలో వున్నారు. కానీ తెలుగువారికి ఎలాంటి గుర్తింపు లేకుండా పోతోంది. ఎన్ని విజయాలు సాధించినా పట్టించుక్కు నాథుడే లేకుండా పోతున్నాడు.

తెలుగు భవనం / తెలంగాణ భవనం, ముంబై విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం లాంటి అంశాలతో పాటు ఎన్నో సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా తెలుగు మనుగడ, అస్తిత్వం, గుర్తింపు ప్రమాదపు అంచుల్లో ఉన్న ఈ నేపథ్యంలో, మన గొంతును తెలుగు రాష్ట్రాల ప్రభుత్వం చెవుల్లో ప్రతిధ్వనించేలా ఒక కార్యక్రమాన్ని చేయాలనుకుంటున్నాం.



తెలుగులో ఉన్న కొన్ని ప్రముఖ దినపత్రికల సంపాదకులతో ముంబైలో ఒక రౌండ్ టేబుల్ సమావేశం 'సంపాదకులతో సమాలోచన' నిర్వహించాలనుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో ముంబైలోని ప్రముఖ తెలుగు సంస్థల నిర్వాహకులు, తెలుగు సామాజికవేత్తలు, పారిశ్రామికవేత్తలు, విద్య, వైద్య రంగాల్లో నిపుణులు, ఉపాధ్యాయులు, రచయితలు, కళాకారులు పాల్గొంటారు.

మన గొంతు ప్రభుత్వాల వద్దకు చేరాలన్నా, మనం చేస్తున్న కార్యక్రమాలు ప్రపంచానికి తెలియాలన్నా మీడియా ఒక్కటే ఆధారం. అందుకే హైదరాబాద్‌లో ప్రముఖ సంపాదకులు, సాక్షి దినపత్రిక ఎడిటోరియల్ బోర్డు డైరెక్టర్ కె.రామాచంద్రమూర్తిగారితో సమావేశం జరిగింది. ఆయన ఎంతో సానుకూలంగా స్పందించారు. త్వరలోనే మరికొందరు సంపాదకులతో భేటీ కాబోతున్నాం. మహారాష్ట్ర తెలుగువారి ఆత్మగౌరవం కోసం మేం చేస్తున్న ఈ చిన్ని ప్రయత్నానికి మీరంతా సహకరించాలనీ ముందస్తుగానే మీ అందరిని కోరుతున్నాం.

హైదరాబాద్‌లో పర్యటించిన ఈ బృందానికి అధ్యక్షుడు మంతెన రమేశ్ నేతృత్వం వహించగా, ఉపాధ్యక్షులు సంగెవేని రవీంద్ర, సంయుక్త కార్యదర్శి గాలి మురలీధర్, కార్యవర్గ సభ్యులు నక్క మనోహర్, ముంబై సాక్షి ఇంచార్జి గుండారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అస్తమించిన 'అమ్మ'





తమిళనాడు ప్రజలు తమ ఆరాధ్యదేవతగా గుండె గుడిలో పెట్టుకొని పూజించుకునే ముఖ్యమంత్రి, 'అమ్మ' గా అఖిల జనుల నీరాజనాలు అందుకున్న 'జయలలిత' అశేష జనవాహినిని శోకసముద్రంలో ముంచి 5 డిసెంబర్ 2016 నాడు అనంత తీరాలకు తరలిపోయింది.

దాదాపు 73 రోజులు అసుపత్రిలో చికిత్స పొందిన జయలలిత పూర్తి స్వస్థతతో తిరిగి తమిళ ప్రజల సేవలో నిమగ్నమవుతుందనీ అందరూ ఎదురు చూస్తున్న తరుణంలో అకస్మాత్తుగా గుండెపోటుకు గురై శాశ్వతంగా సెలవు తీసుకొంది. ఆమెను బ్రతికించేందుకు వైద్యులు అసమాన శక్తియుక్తులు ప్రదర్శించారు. విదేశీ వైద్యులను రప్పించడమే కాకుండా అత్యాధునిక వైద్య పరికరాలను కూడా వినియోగించారు. కానీ జరగాల్సిందాన్ని ఆపే సాహసం ఎవ్వరి దగ్గర లేదు.

జయలలిత జీవితం సంఘర్షణలమయం. ఆమె అత్యంత సాహసోపేతమైన మహిళ. రాజకీయాల్లో ఎంతో కరుడుగట్టిన మహిళగా పేరుపొందినప్పటికీ సామాన్య ప్రజలకు మాత్రం ఆమె ఇలవేల్పులాగే కనిపించేది. తమిళ జనం ఆమె కోసం ప్రాణాలు ఇచ్చేంత అభిమానం పెంచుకున్నారంటే అది కేవలం ఆమె సినిమా గ్లామర్ కారణం కానేకాదు. ప్రజల గురించి ఆలోచిస్తూ, ప్రజల కోసమే తపించేవారు. అందుకే తమిళనాట ఆమె ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఎంతో ఆదరణ పొందడమే కాకుండా జనం దృష్టిలో ఆమెనొక దేవతగా నిలిపాయి.

తమిళ బ్రాహ్మణ వంశానికి చెందిన కుటుంబంలో జయలలిత జన్మించారు. అప్పటి మైసూర్ రాష్ట్రంలోని పాండవపుర తాలూకా, మేలుకోటేలో జయరాం, వేదవతి దంపతులకు ఫిబ్రవరి 24, 1948 నాడు ఆమె జన్మించారు. జయలలిత అసలు పేరు కోమలవల్లి. తమిళ బ్రాహ్మణుల్లో రెండు పేర్లు పెట్టడం ఒక సాంప్రదాయంగా ఉండేది. పాఠశాలలో చేర్చేటపుడు ఆమె పేరును జయలలితగా నమోదు చేశారు.

రాజకీయాల్లో ప్రవేశించక మునుపు ఆమె ఒక విజయవంతమైన సినీ కథానాయకిగా పేరు సంపాదించుకొంది. తనకు ఇష్టం లేకున్నా తల్లి బలవంతం మీద తన 15వ ఏట సినీరంగం లోకి ప్రవేశించింది. తెలుగులో 40 సినిమాల్లో ఆమె కథానాయకిగా నటించింది. తెలుగులో ఆమె మొదటి సినిమా 'మనుషులు మమతలు'. తెలుగు, తమిళ, మళయాల, కన్నడ భాషలతో పాటు ఆమె హిందీలో కూడా హీరోయిన్‌గా నటించింది. తమిళ హీరో ఎమ్.జి. రామచంద్రన్‌తో కలిసి ఆమె పలు సినిమాల్లో నటించింది. ఆ సాన్నిహిత్యంతోనే ఆమె 1981లో రాజకీయాల్లో చేరింది. ఎమ్.జి. రామచంద్రన్‌కు సన్నిహితురాలిగా పేరుండడంతో రాజకీయ నిచ్చెనలు ఎక్కడం ఆమెకు కాస్త సులువైందనే చెప్పొచ్చు.

కాగా, రామచంద్రన్ మరణానంతరం ఆమె కష్టాల్లో ఇరుక్కుపోయింది. అవమానాలపాలయింది. రామచంద్రన్ సతీమణి జానకి రామచంద్రన్ ముఖ్యమంత్రి సింహాసనాన్ని అధిరోహించడంతో కొంత కాలం జయలలిత రాజకీయ అజ్ఞాతవాసం గడపాల్సి వచ్చింది. కానీ జానకీ రామచంద్రన్ ఎక్కువ కాలం ముఖ్యమంత్రిగా కొనసాగలేకపోయింది. 1989లో జయలలిత అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి తొలి మహిళా ప్రతిపక్ష నాయకురాలిగా స్థానం సంపాదించుకొంది. 1991లో రాజీవ్ గాంధీ హత్యానంతరం జరిగిన శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకొని విజయం సాధించి ముఖ్యమంత్రి పీఠాన్ని అదిష్టించింది.

2006లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో పరాభవం చెందింది. 2011లో తిరుగులేని మెజారిటీతో ఆమె గెలుపొందారు. 2016లో కూడా అనూహ్యంగా శాసనసభ ఎన్నికల్లో తిరిగి ఎన్నికై చివరి క్షణం వరకు ముఖ్యమంత్రిగా కొనసాగారు. 1972లో అప్పటి తమిళనాడు ప్రభుత్వం ఆమెను 'కళైమామణి' పురస్కారంతో సత్కరించింది. ఆమె అభిమానులు ఆమెను 'పురుచ్చి తలైవి (విప్లవ నాయకురాలు)' అని పిలుచుకుంటారు.



1984 నుండి 1989 వరకు ఆమె రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగారు. జనం నేతగా ఒక వైపు నీరాజనాలు అందుకుంటున్నప్పటికీ ఆమె చుట్టూ ఎప్పుడూ వివాదాలే ముసురుకొని వుండేవి. ఆదాయంకు మించిన ఆస్తుల కేసులు ఆమెను వెంటాడుతూనే ఉన్నాయి. మొత్తం 11 కేసుల్లో ఆమె 9 కేసుల్నుండి బయటపడ్డారు. ఇంకా రెండు కేసులు పెండింగ్‌లో ఉండగానే ఆమె మరణించారు. అట్టహాసంగా జీవించడం ఆమె ప్రత్యేకత. ఆమె చీరెలు, చెప్పుల గురించి కూడా కథలు కథలుగా చెప్పుకుంటారు. ఏది చేసినా ఒక సంచనలంగా మారేది. అయినా ఆమె ఎప్పుడు జంకింది లేదు. తనకిష్టమైన రీతిగా వ్యవహరించేది.

జీవితాంతం ఆమె అవివాహితగానే ఉండిపోయింది. అంతులేని ఐశ్వర్యం, అధికారం, మందీమార్బలం వున్నప్పటికీ చివరి క్షణాల్లో సొంత కుటుంబ సభ్యులంటూ ఎవరూ పక్కన లేకపోవడం, చనిపోయిన తర్వాత చివరకు తలకొరివి (ఖననం చేశారు) పెట్టేందుకు కూడా సొంత కుటుంబ సభ్యులకు అవకాశం దక్కకపోవడం పై సోషల్ మీడియాలో వైరాగ్యపూరిత దుమారం ఎంతో లేచింది. ఎంత డబ్బున్నా తీసుకుపోయేది ఏదీ ఉండదు అనే వేదాంతం జయలలిత జీవితానికి సరిగ్గా అన్వయించుకోవచ్చు.

ఏది ఏమైన మహిళా సాధికారతకు ఆమె సజీవ తార్కాణం. మహిళల్లోని పోరాట పటిమకు ఆమె మరో రూపం. నేటి యువతీమణులకు ఆమె ఆదర్శం. మగపెత్తనం కొనసాగుతున్న నేటి రాజకీయాల్లో, ఎంతో వ్యతిరేక పరిస్థితుల్లో కూడా విజయపతాకను ఎగరవేయడం అంత ఆషామాషి వ్యవహారమేం కాదు. కానీ జయలలిత తన మొక్కవోని పట్టుదలతో, దీక్షతో, అకుంఠిత పరిశ్రమతో తను అనుకున్నది సాధించింది. కోట్లాది ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయింది. 'అమ్మ' గా దేశ రాజకీయాల్లో తనదైన చరిత్ర నిర్మించుకుంది. ఆమె లేని లోటు ఎప్పటికీ తీరదు. ఆమె లాంటి వ్యక్తిత్వం ఉన్న నాయకులు చాలా అరుదు. జయలలిత మృతికి ఆంధ్ర మహాసభ తరపున అశృనివాళి అర్పిస్తూ, ఆమె ఆత్మశాంతించాలనీ కోరుకుంటున్నాం.

## అశ్రునివాళి



ఆంధ్ర మహాసభ సీనియర్ సభ్యులు, అంతేగాకుండా, మహాసభ పరిపాలనా శాఖ ఉపాధ్యక్షుడిగా ఉన్నత విలువల్ని ప్రతిష్ఠాపించిన పరిపాలనా దక్షుడు, ముంబయి తెలుగువారి ఆత్మీయుడు, సామాజిక, రాజకీయ రంగాల్లో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడు...

### మట్టి జనార్ధన్ గారు

తేది: 18 డిసెంబర్, 2016 నాడు దీర్ఘకాల అనారోగ్యంతో అంతిమ శ్వాస వదిలారు. ఆయన ఆత్మకు శాంతి లభించాలనీ, ఈ ఆపత్కాలంలో ఆయన కుటుంబానికి స్వాంతన కలగాలనీ మనసారా కోరుకుంటూ ఆంధ్ర మహాసభ తరపున ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తున్నాం.

– ఆంధ్ర మహాసభ.



# దయ్యాల గోల....!

– సంగెవేని రవీంద్ర

అమావాస్య.. అర్థరాత్రి.

కన్నుపొడుచుకున్న కనబడని చిమ్మచీకటిలో, ఊరవతల ఉన్న స్మశానంలో దయ్యాలన్నీ మీటింగ్ పెట్టుకున్నాయి. వేలాది దెయ్యాలు కుదురుగా కూర్చోలేక చెట్టుకో, కొమ్మకో రాయికో అంటుకొని అపసోపాలు పడుతున్నాయి. అంతలో ఓ కుర్ర దయ్యం, 'మీటింగేదో తొందరగా కానివ్వండి. ఈ బండమీద అంటుకొని కూచోలేకపోతున్నాను...' అని గొణిగింది. 'నిజమే..' అన్నట్లు మరికొన్ని దెయ్యాలు తలలూపాయి. దెయ్యాలకు ప్రత్యేకంగా తలలుండవు గనక దండం పై అరేసిన చీరలాగా పై నుండి కింది దాకా అస్తవ్యస్తంగా ఊగాయన్నమాట.

స్మశానం మధ్యలో ఉన్న విశాలమైన మర్రి చెట్టు పై ఓ పెద్ద కొమ్మకు వ్రేలాడుతున్న ఓ సీనియర్ దయ్యం మెల్లగా గొంతు సవరించుకుంది.

'నా ప్రియమైన సాటి దెయ్యాల్లారా...! మీరంతా మా పిలుపు మన్నించి దూరదూరప్రాంతాల నుండి ఎగిరి వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదములు. మన దెయ్యం జాతిని అనవసరంగా అవమానాల పాల్జేస్తున్న ఈ మానవ జాతిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నదే నేటి మన మీటింగ్ ఏజెండా.. ఇది ఎగ్స్ట్రా జనరల్ బాడీ మీటింగ్ గనక సింగిల్ పాయింట్ ఎజెండాతోనే ముందుకు సాగుతున్నామని మీరు తెలుసుకోవాలి. మన ప్రమేయం ఉన్నా లేకున్నా ఈ మానవ జాతి మనపట్ల భయభ్రాంతులు సృష్టిస్తూ, మనల్ని కిరాతకంగా చిత్రిస్తూ మన జాతిని అవమానాలకు గురిచేస్తున్నారు. దీనిపై మీరు మీ మీ స్పందనలు తెలియచేసిన తర్వాత ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చిద్దాం.. ఏమంటారు..' అని అన్ని దెయ్యాలను తెరిపారా చూస్తూ గంభీరంగా అడిగింది.

దయ్యాల మధ్య కలకలం చెలరేగింది. గుసగుసలు మొదలయ్యాయి. ఈ కొమ్మమీది దయ్యం ఆ కొమ్మమీదికి ఆ కొమ్మ మీది దయ్యం మరో కొమ్మ మీదికి గెంతసాగాయి. మంతనాలు ఆరంభించాయి. మళ్ళీ ఆ సీనియర్ దయ్యం ముందుకొచ్చింది.

'మిత్ర దయ్యాల్లారా..! ఇలా మనుషుల్లాగా గందరగోళం చేసి మన జాతి గొప్పదనాన్ని కించపరచొద్దు. ఒక్కొక్కరు మీ మీ అభిప్రాయాల్ని నిర్భయంగా చెప్పండి. అనుక్షణం భయంతో చస్తూ బతుకుతూ, పైగా తెగపొడిచే వీరుల్లాగా పోజులు పెట్టే మనుషుల జాతి కాదు మనది అనే విషయాన్ని మరిచిపోవద్దు...' అని హెచ్చరించింది ఆ సీనియర్ దయ్యం.

ఓ కుర్ర దయ్యం చటుక్కున గాలిలో తేలుతూ ఆ సీనియర్ దయ్యం ముందు వేలాడింది.

'అవును.. ఈ మనుషులు మనల్ని ప్రతి దానికి ఉపయోగించుకుంటూ మనల్ని గేలి చేస్తున్నారు. ఎవడో ఒక మనిషిగాడు వెధవ పని చేసి దాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తే 'వీడి వాలకం దయ్యాలు వేదాలు వల్లించినట్లుంది..' అని ఊరికే మన పేరుతో వాడ్ని తిడతారు. ఇది అన్యాయం. భేదాలు, విభేదాలు పుట్టించి, మనుషుల మధ్య

చీలికలకు మూలకారణమవుతున్న ఈ వేదాలతో మనకేం పని..? మన దయ్యాల జాతిలో ఎందరో మేధావులున్నారు. కానీ మనమెప్పుడైనా వేదాల జోలికి వెళ్లామా..?' అంటూ కీచుగా గర్జించిందా దయ్యం.

అంతలోనే మరో ఆడదయ్యం పూనకం వచ్చినట్లు ఊగుతూ ముందుకు వచ్చింది.

'ఈ మానవ జాతికి సిగ్గు లేదు. నానా రకాల గడ్డి తిని, సాటి మనిషిని పీల్చి పిప్పి చేసి, వావి వరసలు వదిలేసి, అక్రమాలు చేస్తారు. తోటి మనుషుల్ని పీక్కు తింటారు. పైగా వాళ్ళలో వాళ్ళు బూతులు తిట్టుకుంటూ, 'వాడు నన్ను దయ్యం లా పీక్కుతింటున్నాడు..' అని మన పేరును బద్నాం చేస్తున్నారు. అసలు మన దెయ్యాలు ఎప్పుడైనా ఎవరినైనా పీక్కు తిన్నా యా..? పీక్కు తినగలవా..? మనకు నోరే సరిగా లేదు. ఉన్న ఆ నోటిలో పళ్ళే దిక్కులేవు. మరి మనం ఎలా పీక్కుతినగలం..? ఈ మనిషి లుచ్చాగాళ్ళు ఒకర్నొకరు ఓర్చుకోలేక మధ్యలో మనల్ని బజారు కీడ్చడం ఏమీ బాగా లేదు..' అంటూ నిట్టూర్చింది.

అవును.. అవును.. అంటూ కోరస్ పలికాయి మిగతా దయ్యాలు.

అకస్మాత్తుగా సుడిగాలిలా ఓ టీనేజీ మగ దయ్యం జోరుగా వచ్చింది ముందుకు.

'ఛీ.. ఈ మనుషుల ప్రవర్తన చూస్తూంటే చచ్చిపోవా లనిపిస్తుంది. మనకు వాళ్ళకు ఏమైనా పోలికలున్నాయా..? మనం ఎంతో సాఫ్ట్‌గా, హాయిగా, మెత్తగా సాగిపోతాం కదా..! మరి ఈ మానవజాతి మాటలు, చేతలు పరమ వికారంగా ఉండడం గమనిస్తూనే ఉన్నాం కదా..! మధ్యలో ఈ నా మనిషి కొడుకులు మనల్ని అవహేళన చేస్తారెందుకు..? ఆ పోరగా ండ్లను చూడండి.. అమ్మాయిలు అబ్బాయిల్ని, అబ్బాయిలు అమ్మాయిల్ని కిందా మీదా తాకుతూ, సగం దేహాల్ని ప్రదర్శిస్తూ, బార్లలో బీర్లు కొడుతూ, పబ్బుల్లో గబ్బు పనులు చేస్తూ, కాళ్ళో, ఒళ్ళో జారి కడుపు తెచ్చుకొని, 'అమ్మా..! ఆ కుర్రాడు దయ్యంలా నా వెంటపడ్డాడే. జాలి తలిచి చీర విడిచాను. నాదేం తప్పు లేదమ్మా..' అంటుంది. ఇదెంతన్యాయం..? మనం ఎప్పుడైనా ఎవరైనా లేడి దయ్యం వెంట పడ్డామా..? మనకు ఆ అవసరం ఉందా..? మరలాంటప్పుడు వాళ్ళు చేసిన సన్నాసి పనికి మనకు కలర్ వేయడమెందుకు..? ఈ మానవజాతి అనేది లేకుంటే ఈ విశ్వం ఎంత హాయిగా ఉండేదో.. ఛీ.. ఛీ.. ఛీ... ' అంటూ మూడుసార్లు ఛీకొట్టింది.

తన భారీ గాలి దేహాన్ని సవరించుకుంటూ ఓ మధ్య వయసు దయ్యం ముందుకు వచ్చింది.

'నాయనలారా..! మన దయ్యం జాతి ప్రతిష్ట ఈనాడు ఈ పాడు మనుషుల వల్ల ప్రమాదంలో పడింది. సిగ్గుమాలిన పనులు చేస్తారు. కన్నతండ్రే చిన్నారి కూతుర్ని చెడగొడుతాడు. మొగడేమో పెళ్ళాం కళ్ళుగప్పి వేరే ఆడవారితో తతంగం నడిపిస్తాడు. పెళ్ళామేమో మొగడి కళ్ళలో కారం కొట్టి పరాయి మగవాళ్ళతో 'బావలు సయ్యా..' ఆడుతుంది. ఎప్పుడో ఒకప్పుడు ఒకరికొకరు ఎదురుపడ్డప్పుడు సిగ్గుతో చచ్చిపోకుండా, ఒకర్నొకరు దూషించుకుంటూ, 'నువ్వసలు మనిషివా.. దయ్యానివా..?' అంటూ దుమ్మెత్తిపోసుకుంటారు.

ఎంత ఘోరం..? ఎంతెంత ఘోరం...? వాడి దురద వాడు, ఈవిడ దురద ఈవిడ ఎక్కడెక్కడో గోకించుకొని తీర్చుకు ంటారు. పైగా మనల్ని వేలెత్తి చూపుతారా..? ఈ మనుషులకు అసలు దయ్యాల గురించి ఏం తెలుసని ప్రశ్నిస్తున్నా మిలార్డ్..? పీక్కు తినే జాతికి పేటెంట్ హక్కులు సంపాదించుకున్న మనుషులు, భూములు, అడవులు, గనులు, కొండలు, గుట్టలు అన్నీ పీక్కు తినడమే కాకుండా ఇప్పుడు మన దయ్యాల జాతిపై పడ్డారు. ఈ నిరంకుశం నశించాలి. ఈ దుర్మార్గం ఆపాలి...' అంటూ శ్వాస ఆడక వగర్చుకోసాగింది.

'అక్షరాలా నిజం అధ్యక్షా...! 'మనిషివా... దయ్యా నివా..? అంటూ అనడంలోనే వివక్ష కనిపిస్తోంది. మనల్ని నీచ నికృష్ట మనుషులతో పోల్చడం కరెక్టు కాదు అధ్యక్షా...! రొచ్చులో, రోతలో మునిగిపోయిన మనుషులెక్కడా...? తెల్లగా, మెల్లగా, వెలుగులా మసలుకునే మన దయ్యాల జాతెక్కడా..? మొత్తం స్మశానాలన్నీ మనకు రాసిచ్చినా మనం మనుషులుగా మారాలనుకోం..? మన డీఎన్‌యే కు మనుషుల డీఎన్‌యేకు ఎమైనా మ్యాచ్ కుదురుతుందా సార్..' అంటూ మరో మేధావి దయ్యం లాపాయింట్ లేవనెత్తింది.

సీనియర్ దయ్యం సాలోచనగా దేహం ఊపింది. మిగతా దెయ్యాలు కూడా రకరకాలుగా ఊగుతూ తమ మద్ధతును తెలిపాయి.

'అధ్యక్షా...! బతుకున్నంత కాలం చేసిన పాపాలు చేయకుండా చేస్తూనే ఉంటారు ఈ మనుషులు. ఆత్మవంచన చేసుకుంటారు. భజనపరుల అవతారం ఎత్తుతారు. మతాల పేరుతో, కులాల పేరుతో మారణ హోమం సృష్టిస్తారు. ప్రతివాడూ మరొకడిని దోచుకునేవాడే. అవసరం కోసం కాళ్ళు అవసరం తీరాక మెడ పట్టుకొని ఉరివేసేవాడే.. మోసాల పుట్టలో ఉంటూ, పాపాల గుట్టను పెంచుకుంటూ, మళ్ళీ చీము, నెత్తురూ, సిగ్గూ లజ్జా లేకుండా శ్రీరంగ నీతులు పలుకుతుం టారు. 'ఒరేయ్..! తప్పులు చేయొద్దురా.. చేస్తే చచ్చాకా మరు జన్మలో దయ్యమై పుడతావు..' అంటూ సొల్లు కారుస్తారు. ఇదేం విడ్డూరం..? మనిషి పాపాలు సంపాదించుకుంటే దయ్యంలా పుట్టడం ఏమిటి..? అసలు పాపాలకు దయ్యాలకు ఏమైనా పొత్తుందా..? పోలికుందా..? మన దయ్యాల జాతి ఎవరిని

నొప్పించకుండా, ఎవరి సొత్తు ఆక్రమించకుండా, పరాయి దయ్యం వైపు కన్నెత్తి చూడకుండా మసులుతుంటే, పనికిమాలిన ఈ మనుషుల గుంపు మనల్ని దూషిస్తుందా..? హవ్వ..? ఎంత పాపం..! దయ్యాలు పాపాలు చేయవు గనకే మనకు స్వర్గాలు నరకాలు, రంభా ఊర్వశులు, లంకెల బిందెలు ఏమీ లేవు. మనుషుల కోసమే సలసల కాగే నూనె కుంపట్లున్నాయి కానీ మనకున్నాయా..?' అంటూ ఓ ప్రగతిశీల భావజాల దయ్యం వాపోయింది.

'చెప్పాలంటే చాలా ఉన్నాయి మిలార్డ్..! దేవుడూ కనిపించడు. మనమూ కనిపించం. కానీ ఈ మనుషుల హృదయాలు మలిన కేంద్రాలు. దేవుళ్ళకేమో మందిరాలు, మసీదులు, చర్చీలు, ఆధ్యాత్మిక కేంద్రాలు వగైరా కట్టించి అస్తమానం పూజలు నిర్వహించి, దేవుళ్ళ చెవుల్లో పెద్దపెద్ద భజన పూలు పెడతారు. మనల్నేమో పిల్లల్ని భయపెట్టేందుకు వాడుకుంటారు. పిల్లలేం ఖర్మ... రాత్రి దొంగచాటుగా గోడలు దునికే పెద్దమనుషులకు సడెన్‌గా మరో మనిషి ఎదురైతే, 'అయ్యో...! మీరా..? దయ్యం అనుకొని హడలి చచ్చాను..' అంటారు. ఇది దయ్యాల పట్ల మనుషులు చూపించే అత్యంత దుర్మార్గానికి పరాకాష్ఠ. నిజానికి మనల్ని చూస్తే ఎవరైనా హడలి చచ్చేలా ఉన్నామా..? పొగలాగా, గాలిలాగా తేలిపోయే మనం ఎంత అహింసామూర్తులమో తెలియకుండా ఈ మనుషుల జాతి మనల్ని అంటరాని జాతిగా చూస్తోంది. వీరిపై అట్రాసిటీ కేసులు పెట్టాలి. అంతేగాక, పరువు నష్టం దావాలు వేసి మూడు చెరువుల నీళ్ళు తాగించాలి.. వీళ్ళకు తగిన శాస్తి చేయకుండా వదల కూడదు మిలార్డ్.. వదల కూడదు..' అంటూ వెక్కి వెక్కి ఏడవ సాగింది మరో వృద్ధ దయ్యం.

అక్కడ గుమిగూడిన దయ్యాల్లో ఆందోళన మొదలయింది. తమ జాతిపై జరుగుతున్న మానవదాడి పట్ల దుమారం పుట్టింది. మనుషుల్ని కరకర నమిలి తినేయ్యాలనేంత కోసం వారిలో బుసకొడుతోంది. 'గిచ్చేందుకు గోళ్ళు లేవు, కొరికేందుకు పళ్ళు లేవు, కొట్టేందుకు చేతులకు వేళ్ళు లేవు, తన్నేందుకు కాళ్ళకు పాదాలు లేవు గనక ఏమీ చేయలేకపోతున్నాం కానీ, ఇవన్నీ ఉన్నట్లయితేనా..? నా సామిరంగా..! ఈ మనుషుల్ని ఉరికించి ఉరికించి నరికేసేవాళ్ళం..' అన్నంతగా అక్కడ వాతావరణం వేడెక్కింది.

'ఈ మనుషులకు తమదంటూ ఏదీ సొంతం లేదు. అన్నీ అరువు తెచ్చుకున్న బతుకులే. స్వాభిమానం, ఆత్మగౌరవం అనే వాటి జాడలు కూడా వీరికి తెలియదు. అందుకేజంతువులను, దయ్యాలను, దేవుళ్ళను ఆసరాగా చేసుకొని సాగు తుంటారు. 'దయ్యం బుద్దులున్నాయేందిరా..?' దయ్యం లక్షణా లు ఎందుకున్నాయిరా..? ఏంటా దయ్యం చూపు..? అంటూ రకరకాలుగా మన దయ్యాల జాతిని వారి నిస్సిగ్గు బతుకులకు, శిఖండి జీవితాలకు ఆసరాగా వాడుకుంటారు. వీటిని తీవ్రంగా ఖండించాలి. ఇహనుండి మనుషులు మనజోలికి రాకుండా కట్టుదిట్టాలు చేయాలి... అందుకు మనమంతా ఐక్యత పాటించా లి...' అంటూ ఇప్పుడిప్పుడే దయ్యంగా ప్రమోషన్ పొందిన చిరుదయ్యం మనుషుల్ని దుయ్యబట్టింది.

'మనుషులు చస్తే దయ్యాలు అవుతారనే భ్రమను భంగం చేయాలి. మనుషులు చస్తే మట్టి అవుతారు కానీ దయ్యాలు కావడం ఏమిటి..? ఈలాంటి దుష్ప్రచారాన్ని మన దయ్యాల జాతి మనుగడకే ప్రమాదంగా భావించాలి. మనిషి చచ్చాక దయ్యం కావాలనుకోవడం వారి స్వార్థానికి ప్రతీక. అంత ఈజీగా మన దయ్యం జాతి సంకరం కాకుండా జాగ్రత్తలు వహించాలి. ఈ మనుషులు గనక మన దయ్యాల జాతిలో చేరినట్లయితే మన దయ్యాల జాతి గొప్పదనం మంటకలిసిపో తుంది. ఈ మనుషుల్ని నమ్మేందుకు అస్సలు వీల్లేదు...। అంటూ మరో స్టూడెంట్ దయ్యం ఆక్రోశం వెలిబుచ్చింది.

అన్నీ విన్న తర్వాత ఆ సీనియర్ దయ్యం తన కంక్లూజన్ ఇచ్చింది.

' ప్రియమైన దయ్యాల జాతి సభ్యులారా..! మీ అందరి వాదనలు, అభిప్రాయాలు విన్న తర్వాత నేను ఒక నిర్ణయానికి వచ్చాను. ఈ మనుషులు అనవసరమైన రాద్ధాంతాలు చేయడం లో దిట్ట అని, తమ చావు తాము చచ్చేందుకు రకరకాల మతా లు, కులాలు, వాదాలు, ఉగ్రవాదాల నీడల్లో తలదాచుకుంటార నీ అర్థం అయింది. పాముకు తలలో విషం ఉంటే ఈ మనుషుల కు నిలువెల్లా విషమే అని ఈ మధ్యే ఒక సర్వేలో వెల్లడయిన అంశాన్ని కూడా మీ దృష్టికి ఈ సందర్భంగా తీసుకువస్తున్నాను.

ఇవన్నీ ఒకెత్తు అయితే, ఎలాంటి ప్రమేయం లేని మన దయ్యాల జాతిపై వీరి జాతి వివక్ష కామెంట్స్ భరించలేని లెవెల్‌కు పెరిగిపోయాయి. ఎంతో శాంతియుతమైన జీవితం గడుపుతున్న మన జాతిని అనుక్షణం అవమానాల పాల్జేస్తున్నారని తేలిపోయింది.

అందుకే ఈ అత్యవసర అదనపు సర్వసభ్య సమావేశంలో తీర్మానించేదేమనగా...

ఒకటి... మన దయ్యాల జాతిని సర్వోత్కృష్ట జాతిగా ప్రకటిస్తున్నాను. రెండవది ఈ రోజు మన దయ్యాలంతా కలిసి మానవ జాతిపై ఒకేసారి కాండ్రించి ఉమ్మేయాలని ఆదేశిస్తున్నాను..'

ప్రస్తుతం,

దయ్యాలు ఊసిన ఉమ్మిని కడుక్కునేందుకు మానవ జాతి మొత్తం మక్కా మసీదు, తిరుపతి తిరుమల, వాటికన్ సిటీ సందర్శనాలకై క్యూలు కడుతున్నారు.



Simple Transportation
తెలుగు భాందవులందరికీ
నూతన సంవత్సర,
మకర సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
Citi Trans Service
ALL INDIA BULK PARCEL SERVICES
BY AIR & TRAIN
E.N. Rao
93226 48385
MUMBAI:
Shop No. 3, Jagadamba Niwas, New Prabhadevi Road, Mumbai - 400 025 - Mob.: 90295 35095
BHIWANDI:
Valpada Gaon, Next to Globe Complex, Anjur Mankoli Road, Bhiwandi. - Mob.: 89760 76044
Website: www.cititransservice.com - E-mail: cititransservice@gmail.com
Advt.




తెలుగు భాందవులందరికీ
నూతన సంవత్సర,
మకర సంక్రాంతి మరియు గణతంత్ర దినోత్సవ
శుభాకాంక్షలు
Dasharath B. Jindam
ARCHANA
GARMENTS
Advt.
Specialist in 100% Pure Linen
Opp. Worli B.D.D.Chawl No. 105, S.S.Amrutwar Marg,
Mumbai - 400 013 - Mob.: 98330 30334


Advt.

# HORIZON GROUP

Builders & Developers





A-245, Balaji Bhavan,
Plot No. 42A,
Sector-11,
CBD Belapur,
Navi Mumbai - 400 614

Tel.: 022-27560442
E-mail: reddymk@gmail.com
www.horizonlivingspaces.com

Advt.